RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :262 శనివారం ,జనవరి 17, 2026, పేజీలు -20 వెల :5/-



# పదేళ్ల పాలనలో అప్పులు తప్ప అభివృద్ధి లేదు

**ఫ్యామ్‌హౌజ్‌లో ఉంటూ రాజకీయాలతో**

**తెలంగాణకు నష్టం**

**రాక్షసుల్లా అభివృద్ధికి అడ్డుపడుతున్నారు**

**మండిపడ్డ సిఎం రేవంత్**

2

## మెట్రో రెండోదశకు కేంద్ర సుముఖం

**సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ**

# అభివృద్ధి కోసమే నా ఆరాటం

- ఉమ్మడి జిల్లాకు యూనివర్సిటీ మంజూరు
- బాసర ఐఐటిలోన క్యాంపస్ ఏర్పాటు చేస్తాం
- నిర్మల్ జిల్లాకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు
- ఆదిలాబాద్ విమానాశ్రాయానికి ప్రధానితో శంకుస్థాపన
- పనుల కోసమే ప్రధాని మోడీతో భేటీ అవుతూనే ఉంటా
- తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్ట్ కట్టి తీరుతాం కెసిఆర్ అప్పులతో తెలంగాణ కుప్పయ్యింది
- అభివృద్ధి కోసం ఆశీర్వదించండి..మున్సిపల్ ఎన్నికల్లోనూ ఆదరించండి
- నిర్మల్ బహిరంగ సభలో సిఎం రేవంత్ పిలుపు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పాలమూరు జిల్లాతో సమానాంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే సీఎం అయ్యాను. ఆదిలాబాద్ జిల్లా పోరాటానికి, పౌరుషానికి గడ్డ అంటూ.. జల్, జంగల్, జీమీన్ అంటూ కుమురం భీం కొట్లాడారని అన్నారు. ఈ జిల్లాలో -మిగతా2లో



# చనాకా-కొరాటా పంప్‌హౌస్‌ను ప్రారంభించిన సిఎం

**నల్లమల సాగర్‌కు తాము వ్యతిరేకమన్న ఉత్తమ్**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లాలో సిఎం రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించిన సందర్భంగా భోరాజ్ మండలం హతిఘాట్‌లో చనాకా-కొరాటా పంప్‌హౌస్‌ను ప్రారంభించి ప్రధాన కాలువకు నీటిని విడుదల చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా రూ.386.46 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో సిఎంతోపాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు. అనంతరం నిర్మల్ జిల్లాలో సిఎం పర్యటించారు.పొంకల్ గ్రామంలో సదర్మట్ బ్యారేజీని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ చేపట్టిన నల్లమల సాగర్ కు తాము వ్యతిరేకమని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ - మిగతా2లో

**ధరణి,భూభారతి కుంభకోణంలో**

# 15మంది అరెస్ట్

**నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం**

**మరో 9 మంది పరారీలో ఉన్నట్టు పోలీసుల వెల్లడి**

2

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణంలో 15 మందిని అరెస్టు చేసినట్టు వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ తెలిపారు. మరో 9 మంది పరారీలో ఉన్నట్టు చెప్పారు. ప్రధాన నిందితులుగా బసవరాజు, జెల్లా పాండుగా గుర్తించాం. జనగామ, యాదాద్రి జిల్లాల్లో గతంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయి.



# ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

**స్పీకర్‌కు మరో రెండు వారాల గడువు**

**విచారణ సందర్భంగా సుప్రీం వెల్లడి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడింది. రెండు వారాల తరువాత ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన ప్రక్రియపై అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది.అయితే నాలుగు వారాల సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ 2

# తెలంగాణలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్

**పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించిన మంత్రి జూపల్లి**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ వేదికగా శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఈ షో జరుగనుంది. తెలంగాణ పర్యాటక, సంస్కృతి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ హాట్ ఎయిర్ బెలూన్ షోను ప్రారంభించారు. ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకున్న 300 మంది సందర్శకులకు హాట్ ఎయిర్ బెలూన్లలో రైడ్‌కు అనుమతి ఇవ్వనున్నారు. అలాగే సాధారణ ప్రేక్షకులకు నైట్ గ్లో షో ఓపెన్‌గా ఉండనుంది. హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ టికెట్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. -మిగతా2లో

# వైభవంగా కొత్తకొండ వీరభద్రస్వామి ఉత్సవాలు

**భారీగా తరలివచ్చిన భక్తజనం**

**బండ్లు కట్టి స్వామిని దర్శించుకున్న ప్రజలు**

**పలువురు మంత్రులు రాక..**

**భారీ బందోబస్తు ఏర్పాటు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురు, శుక్రవారాల్లో లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కోనేరులో పవిత్ర స్నానాలు ఆచరించారు. కోరిన కోరికలు తీర్చాలని స్వామివారికి కోర మీసాలు సమర్పించుకున్నారు. -మిగతా2లో



# మరోమారు పాక్ కవ్వింపు చర్యలు

**సరిహద్దుల్లో డ్రోన్లతో దాడి చేసే యత్నం**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఓ వైపు భారత్‌తో స్నేహ సంబంధాలు కొనసాగిస్తాం అంటూనే.. పాకిస్థాన్ మరోవైపు కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. గురువారం రాత్రి జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వెంబడి రెండు పాక్ డ్రోన్లు సంచరించినట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి.డ్రోన్ల కదలికలు చూసిన వెంటనే భారత సైన్యం స్పందించి యాంటీ-డ్రోన్ ఆపరేషన్ చేపట్టడంతో అవి వెనుదిరిగాయి.ఈ వారంలోనే ఇలా జరగడం మూడోసారి అంటున్నారు. పాకిస్థాన్‌కు భారత్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరికలు -మిగతా2లో

# వేములవాడ అభివృద్ధికి శ్రీకారం

**నిధులు కేటాయించి పనులు ప్రారంభం**

**విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి రాజన్న ఆలయం సందర్శన**

**గత కెసిఆర్ ప్రభుత్వం వేములవాడను విస్మరించింది**

**రాజన్న ఆలయ సందర్శనలో మంత్రి సీతక్క**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాజన్న అనుబంధ భీమేశ్వర ఆలయంలో స్వామి వారిని మంత్రి శుక్రవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మీడియాతో మంత్రి మాట్లాడారు.వేములవాడలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. ఆలయాల అభివృద్ధి.. భావోద్వేగాలు, -మిగతా2లో

**ఇందూరును నిజామాబాద్‌గా**

# మార్చారు

**మళ్లీ తిరిగి ఇందూరుగా మార్చి తీరుతాం**

**ఇక్కడ కాషాయ జెండా ఎగరేసి తీర్మానిస్తాం**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నిజామాబాద్‌ని ఇందూర్‌గా పేర్కొన్న ఎంపీ ధర్మపురి అరవింద్ ఆ పేరు ఎలా వచ్చిందో చారిత్రిక ఆధారాలు ఉన్నాయన్నారు. మీడియాలో మాట్లాడిన ఎంపీ ధర్మపురి అరవింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిజాం ఒక హంతకుడు.. నిజామాబాద్‌కి ఆయన పేరు ఎందుకు పెట్టుకుంటారన్నారు. ఇందూర్‌గా పేరు మార్చి ఆ తీర్మానాన్ని ఏబీవీపీ నుంచి వచ్చిన రేవంత్‌రెడ్డికి పంపిస్తామన్నారు. శ్రీరాముడికి బీజేపీ మెంబర్ షిప్ 12

# చట్టవిరుద్ధంగా వాకీటాకీల విక్రయం

**అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు సంస్థలకు షాక్**

**ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై రూ.44లక్షల వరకు జరిమానా**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** చట్టవిరుద్ధంగా వాకీ టాకీలను విక్రయిస్తున్న పలు ఈ-కామర్స్ సంస్థలపై కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ సుమోటోగా చర్యలు చేపట్టింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తంగా రూ.44లక్షల వరకు జరిమానా విధించింది. వినియోగదారుల రక్షణ, టెలికాం చట్టాలను ఉల్లంఘించి పలు ఈ-కామర్స్ సంస్థలు 2




# కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కారును ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ఘటన శుక్రవారం అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటలో జరిగింది. ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ ఘాట్ రోడ్డులో కొండపై నుండి కిందకు దిగుతున్న కారు ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందు భాగం ధ్వంసమయ్యింది. అయితే పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.ఘాట్ రోడ్డుపై సూచిక బోర్డులు లేకపోవడంతోనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## చనాకా-కొరాటా పంప్‌హౌస్‌ను ప్రారంభించిన సిఎం

**-మొదటిపేజీ తరువాయి** :ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిస్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో దీనిపై పోరాటం చేస్తున్నామని తెలిపారు. గోదావరి జలాల్లో చుక్క నీరు కూడా వదులుకునేది లేదని అన్నారు. నిర్మల్ లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన మంత్రి.. తుమ్మిడిహట్టి నుంచి గ్రావిటీ ద్వారా సుందిళ్ల ప్రాజెక్టుకు తరలిస్తామని చెప్పారు. సుందిళ్ల నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటిని తరలిస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో చెనాక కోరాట బ్యారేజి కోసం మరో వంద కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు- మంత్రి ఉత్తమ్. చెనాక కోరాట బ్యారేజికి మాజీ మంత్రి రామచంద్రా రెడ్డి పేరు , సదర్ మట్‌కు పి.నర్సారెడ్డి పేర్లు పెడుతున్నట్లు చెప్పారు. పీపీ ప్రాజెక్టు, మత్తడి, కుప్టి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. 27 ప్యాకేజీలకు రూ.97 కోట్లతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

## ధరణి,భూభారతి కుంభకోణంలో 15మంది అరెస్ట్

**-మొదటిపేజీ తరువాయి** : యాదగిరిగుట్టలోని ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ల ద్వారా మోసాలు జరిగాయన్నారు. రూ.3.90 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది. వెబ్‌సైట్‌లో సాంకేతిక లోపాల ఆధారంగా లూటీ చేశారు. నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం చేసుకున్నాం. నిందితుల బ్యాంక్ ఖాతాల్లోని రూ.లక్ష సీజ్ చేశాం. రూ.కోటి విలువైన ఆస్తి పత్రాలు, కారు, ల్యాప్ టాప్‌లు, డెస్క్ టాప్‌లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాం. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ధరణి-భూ భారతి కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముందని సీపీ తెలిపారు. మొత్తం మూడు కోట్ల 72 లక్షల రూపాయల కుంభకోణం జరిగినట్టు పోలీసులు వెల్లడించారు. జనగామ, యాదాద్రి జిల్లాల్లో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణం కేసులో కీలక ఆధారాలు సేకరించారు పోలీసులు.

## తెలంగాణలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్

**-మొదటిపేజీ తరువాయి** : వయస్సు, రైడ్ రకాన్ని బట్టి ధరలు రూ.500 నుంచి రూ.1500 వరకు ఉండనున్నాయి. వాగా.. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా జనవరి 13 నుంచి 15 వరకు ఇంటర్నేషనల్ కైట్ / స్వీట్స్ ఫెస్టివల్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. పెద్ద సంఖ్యలో సందర్శకులు కైట్ ఫెస్టివల్‌లో పాలుపంచుకున్నారు. అలాగే జనవరి 16, 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ ఫెస్టివల్, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాద్‌లో తొలి హాట్ ఎయిర్ బెలూన్ ఈవెంట్‌గా రికార్డు సృష్టిస్తోంది. పరేడ్ గ్రౌండ్‌లో సాయంత్రం 4 గంటల నుంచి రంగురంగుల బెలూన్లు ఆకాశంలో కనువిందు చేయనున్నాయి.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

**-మొదటిపేజీ తరువాయి** : జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని.. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి కొంత సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది కోరారు. స్పీకర్‌కు కంటి శస్త్ర చికిత్స జరగడంతో ఆస్పత్రిలో ఉన్నారని, కొత్త అసెంబ్లీ సెక్రటరీ జనరల్ వచ్చినందున ప్రక్రియ ఆలస్యమైందని న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు నివేదించారు. ఇప్పటివరకు స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను నివేదిక రూపంలో ఆయన కోర్టుకు సమర్పించారు. మిగతా ముగ్గురు సభ్యులపై నిర్ణయం తీసుకునేందుకు నాలుగు వారాల సమయం కావాలని ధర్మాసనానికి స్పీకర్ తరఫు న్యాయవాది విజ్ఞప్తి చేశారు. త ఏడాదిగా ఇదే చెబుతున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో మూడు నెలల్లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినా పట్టించుకోలేదని పాడి కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని, మిగిలిన ముగ్గురిపై నిర్ణయం తీసుకునేందుకు సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టును కోరారు.

## మరోమారు పాక్ కవ్వింపు చర్యలు

**-మొదటిపేజీ తరువాయి** : హెచ్చరికలు జారీ చేసిన కొద్ది గంటల్లోనే ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. గణతంత్ర దినోత్సవం వేడుకల నేపథ్యంలో సరిహద్దుల్లో భద్రతా దళాలు పహారా కాస్తున్నాయి. డ్రోన్ల కదలికల తర్వాత ఆ ప్రాంతంలో హై అలర్ట్ ప్రకటించి, భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. మంగళవారం రాత్రి, రాజౌరి జిల్లాలోని నియంత్రణ రేఖ (ఒక్షఅ) దాటి భారత భూభాగంలోకి వచ్చిన అనుమానిత పాక్ డ్రోన్లను అడ్డగించడానికి ఆర్మీ సిబ్బంది కాల్పులు జరిపారు.

## మెట్రో రెండోదశకు కేంద్ర సుముఖం

**-మొదటిపేజీ తరువాయి** : హైదరాబాద్ మెట్రో రెండో దశ కోసం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ని కలిసి చర్చించానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు.ముందుగా మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని, అందుకు అన్ని ఒప్పందాలు, నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతి గురించి ప్రస్తావించారు. అలాగే హైదరాబాద్ నగరంలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా నగరంలో మెట్రో రెండో దశ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరిందని గుర్తుచేశారు. ఇప్పటికే అమలు జరుగుతున్న మొదటి దశ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, తామే నిర్వహిస్తామని ప్రకటించిందని ప్రస్తావించారు. లావాదేవీలు పూర్తయిన తర్వాత రెండో దశ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి అంగీకరించిందని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ గుర్తు చేశారని అన్నారు. మెట్రో మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వం ఎల్ అండ్ టీ నుంచి తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నిర్ణయించారని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తనకు తెలిపారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు, కేంద్ర ప్రభుత్వం తరఫున మరో ఇద్దరు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకోసం రాష్ట ప్రభుత్వం తరఫున ఇద్దరు అధికారుల పేర్లను పంపాలని కోరినట్లు కూడా వివరించారు. కానీ, ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ఎందుకు ప్రతిపాదించలేదని ప్రశ్నించారు. కావున సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఇద్దరు అధికారుల పేర్లను పంపి సమావేశ నిర్వహణకు ప్రయత్నం చేయాలని సూచించారు. అదేవిధంగా, వేగవంతంగా ఎల్ అండ్ టీ నుంచి మెట్రో నెట్‌వర్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఆ తర్వాత మెట్రో రెండో దశ నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కిషన్‌రెడ్డి కోరారు.

# అభివృద్ధి కోసమే నా ఆరాటం

**-మొదటిపేజీ తరువాయి** :ఈ జిల్లాలో జరగాల్సినంత అభివృద్ధి జరగలేదు. బాసర ట్రిపుల్ ఐటీలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. జిల్లాలోని ప్రజాప్రతినిధులంతా ఇందుకు సహకరించాలి. పారిశ్రామికంగానూ ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. జిల్లాకు ఎయిర్ బస్ తీసుకొస్తాం. ఎయిర్‌పోర్టు కోసం 10వేల ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందన్నారు. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిద్దాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టాల్సిందే.. ఆదిలాబాద్ జిల్లాకు నీరు ఇవ్వాల్సిందే. ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రధాని వద్దకు వెళ్తున్నాం. ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చి.. అడగాల్సిన ప్రాజెక్టులు అడుగుతున్నాం. మోదీని పదే పదే కలుస్తున్నానని కొంత మంది విమర్శిస్తున్నారు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఎవరు ఇస్తారు.. ప్రధాని కాదా? ప్రధానిని కలవకపోతే నిధులు, ప్రాజెక్టులు ఎలా వస్తాయి. పదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వాన్ని గత ప్రభుత్వం అడగలేదు. అడగకపోతే రాష్ట్రానికి ఏం కావాలో కేంద్రానికి ఎలా తెలుస్తుంది. పైరవీలు చేయను.. పర్సనల్ ఎంజెడా లేదు.. రాష్ట్ర అభివృద్ధి కోసం, నిధుల కోసం.. ప్రధాని మోదీ, అమిత్ షా సహా ఎవరినైనా కలుస్తానని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధే అందరి లక్ష్యం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు ఈ ఆలోచన చేయకపోవడం వల్లే.. తెలంగాణకు తీరని నష్టం జరిగిందని పరోక్షంగా కెసిఆర్ ది తీరుపై మండిపడ్డారు.. రాష్ట్ర భాజపా నేతలు కూడా ప్రధాని మోదీని కలిసి రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు తేవాలి. నిర్మల్ జిల్లాకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేస్తున్నాం. నాగోబా జాతరకు రూ.22కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేస్తాం. సమ్మక్క-సారలమ్మ జాతరకు రూ.300 కోట్లు కేటాయించి పునర్నిర్మాణం చేశాం. ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారిందన్నారు. పెట్టుబడుల కోసం మేం ప్రయత్నిస్తుంటే.. స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారాన్ని అనుభవించి రూ.8లక్షల కోట్లు అప్పు చేశారు.. రూ. వేల కోట్లు దోపిడీ చేశారని కెసిఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. భూసేకరణ కు నిధులు మంజూరు చేసి ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు వర్శిటీ లేదని.. ఈ ప్రాంతానికి వర్సిటీ మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. త్వరలో వర్సిటీ మంజూరు అవుతుందన్నారు. బాసర వర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నామని.. దానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఆదిలాబాద్ వర్సిటీ బాసరలో ఏర్పాటు చేస్తున్నామని.. ఉమ్మడి జిల్లా కు కావాల్సిన నిధులను బ్జడెట్ లో ప్రవేశ పెట్టుతామన్నారు.. తుమ్మడి హెట్టీ వద్ద ప్రాణహిత చేవెళ్ల పై నివేదిక తయారు చేస్తున్నామని.. తుమ్మడి హెట్టీ వద్ద ప్రాజెక్టు కట్టి తీరుతామని స్పష్టం చేశారు. ప్రతి నీటి చుక్కని ఒడి పట్టుతామన్నారు..

ఆదిలాబాద్‌కు ఎయిర్ పోర్ట్ తీసుకొచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. మోడీ చేతుల మీదుగా ఆదిలాబాద్ ఎయిర్ పోర్టు శిలాఫలకం వేయిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికలు వచ్చాక రాజకీయం.. ఎన్నికల తర్వాత అభివృద్ధికి కలిసి నడుద్దామన్నారు. ప్రతి మూడు నెలలకు సారి కేంద్రాన్ని కలుస్తాం.. మీరు సైతం నా దగ్గరకు రండి.. సాధ్యం అయినంత పనులు చేస్తామని ప్రతిపక్ష నేతలకు సీఎం తెలిపారు. మోడీ నాకు చుట్టం కాదు దేశానికి ప్రధాని కాబట్టి మన ప్రాంతం అభివృద్ధి కావాలి కాబట్టి మోడీని కలుస్తున్నానని చెప్పారు. ప్రాంత అభివృద్ధి కోసం ఎవ్వెర్నినా కలుస్తా. పైరవీలు లేవు, పర్సనల్ పనులు నాకు లేవని సీఎం స్పష్టం చేశారు.
కేంద్రం వరంగల్ ఎయిర్ పోర్టు వచ్చింది. ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ఇస్తాం అని చెప్పినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'ఇవ్వన్నీ అడిగనిదే ఇవ్వరు. గత పాలకులు అడగకపోవడంతో ఈ పరిస్థితి వచ్చింది. వాళ్ల తప్పులకు ఇప్పుడు అప్పులు మిగిలాయి. ఆ ప్రభుత్వంలో ఇచ్చిన బియ్యం ఎవ్వరైనా తిన్నారా..? కాని మేము ఇచ్చే సన్న బియ్యం తింటున్నారు. నాడు పావలా వడ్డీ లేదు సున్నా వడ్డీ లేదు.. గుండు సున్నా మిగిల్చారు. వెయ్యికోట్ల భూమి మహిళలకు కేటాయించాం..రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితి వల్ల క్రమక్రమంగా అభివృద్ధి చేసుకుందాం.. రాష్ట్ర ప్రజలు అండగా నిలవండి, దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతా.. త్వరలో మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయి? ప్రజా ప్రభుత్వంతో కలిసి పని చేసే వారిని గెలిపించండి.. కేవలం ఎన్నికల అప్పుడే రాజకీయాలు, అభివృద్ధికి అందరం ఒకటే..' అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# పదేళ్ల పాలనలో అప్పులు తప్ప అభివృద్ధి లేదు

**-మొదటిపేజీ తరువాయి** : ఆదిలాబాద్ జిల్లా అంటే తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అత్యంత వెనుకబడిన ఈ జిల్లాకు ఆశించిన న్యాయం జరగలేదని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శక్రవారం పర్యటించిన సిఎం రూ.386.46 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హాతిఘాట్‌లో చనాకా - కొరాటా బ్యారేజ్ పంప్‌హౌస్ ప్రారంభించారు. సదర్మట్ బ్యారేజ్‌ను జాతికి అంకితం చేశారు. యాసంగి పంటకు నీరు విడుదల చేశారు. పొన్కల్ దగ్గర గోదావరి నదిపై సదర్మట్ బ్యారేజ్ నిర్మాణాన్ని ప్రారంభించారు. రూ.676 కోట్లతో ప్రభుత్వం సదర్మట్ బ్యారేజ్ నిర్మాణం చేపట్టిందని సీఎం ప్రసంగించారు. ఈ బ్యారేజ్ ద్వారా 18 వేల ఎకరాలకు సాగునీరును ప్రభుత్వం అందించనుందన్నారు. కేసీఆర్ హయాంలో చిత్తశుద్ధిగా పనిచేసి ఉంటే చనాక - కొరాట ప్రాజెక్టు ఎప్పుడో పూర్తయ్యేదని తెలిపారు. చనాక - కొరాట, సదర్మట్ బ్యారేజీలు గత పదేళ్లలో పూర్తికాలేదని ఈ సందర్భంగా సీఎం చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేశామని వెల్లడించారు. కాళేశ్వరానికి రూ.లక్షా 10 వేల కోట్లు ఖర్చుచేసినా.. చుక్కనీరు రాలేదని విమర్శించారు. రైతులకు నీరు రావాలంటే తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన పక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకెళు న్నామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. నాటి పాలకులు చేసిన అప్పులే ఇప్పుడు ఉరి తాడు అయ్యాయి. మేం ఫ్యూచర్ సిటీ అంటే మమ్మల్ని రియల్ ఎస్టేట్ బ్రోకర్స్ అంటున్నారు' అని ప్రతిపక్షాలనుద్దేశించి అన్నారు ముఖ్యమంత్రి.'పదేళ్ల పాలనలో ఏమీచేయని వ్యక్తి ప్రజాపాలనను భరించలేక పోతున్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఉన్న వ్యక్తి ఇలాగేనా మాట్లాడేది. చేతనైతే మమ్మల్ని ఆశీర్వదించండి.. లేకుంటే ఫామ్‌హౌస్‌లోనే ఉండండి. మారీచుడు, సుగ్రీవుడు తరహాలో రాక్షసుల్లా.. అభివృద్ధికి అడ్డుపడుతున్నారు. శుక్రాచార్యుడిలా ఫామ్‌హౌస్‌లో ఉన్న వ్యక్తి ప్రోత్సహిస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారు. బీఆర్ఎస్ నేతలకు అభివృద్ధి అంటే ఇష్టం లేకపోతే ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకోవచ్చు. బావాబామ్మర్దులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. మొన్న పంచాయతీ ఎన్నికల్లో 66శాతం కాంగ్రెస్ సర్పంచ్‌లను గెలిపించారు ప్రజలు. వారి నమ్మకాన్ని వమ్ము చేయం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ మంచి వాళ్లను ఎన్నుకోండి. సమస్యలను పరిష్కరించే వాళ్లను, ప్రజా ప్రభుత్వంతో కలిసి పనిచేసిన వాళ్లనే గెలిపించుకోండి. నేను ఓడిపోయిన వాళ్ల గురించి మాట్లాడను. మేం పాలకులం కాదు.. సేవకులం. మీ మనసు గెలుస్తాం.. రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తాం. 2038వరకు అధికారంలో ఉంటాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# వైభవంగా కొత్తకొండ వీరభద్రస్వామి ఉత్సవాలు

**-మొదటిపేజీ తరువాయి** : తమ గండాలు తొలగిపోవాలని గండా దీపంలో నూనె పోశారు. వీరభద్రుని సన్నిధిలో కోడె ప్రదక్షిణ చేశారు. గుమ్మడికాయ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూ కట్టారు. భక్తులు అధికం కావడంతో శీఘ్ర దర్శనం, విఐపి క్యూలైన్లు సైతం కిక్కిరిసిపోయాయి. జాతరలోని దుకాణాలు, రంగులరాట్నం, సర్కస్ తదితర షాపులన్నీ రద్దీగా మారాయి. జాతరలో భక్తుల సౌకర్యార్థం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు వాటిల్లకుండా ఆలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఈవో కిషన్ రావు పూర్తి సదుపాయాలు కల్పించారు. మకర సంక్రాంతి పర్వదినం గురువారం అర్ధరాత్రి ఆనవాయితీ ప్రకారం వరంగల్ జిల్లా వేలేరు కు చెందిన యాదవులు డబ్బు చప్పుళ్ళు, శివసత్తులు నృత్యాల మధ్య మేకల బండితో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఎడ్లబండ్లతో వచ్చిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి గుట్టపైన కొలువుదీరిన వీరభద్ర స్వామి ఆత్మలింగం ఆలయంలో దివ్యాలంకరణ పూజలు జరిగాయి. గుట్టపైకి వెళ్ళిన భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గుట్టపైకి వెళ్లి ప్రకృతి రమణీయతను వీక్షించేందుకు యువత పోటీపడ్డారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు స్వగ్రామం వంగర లోని అతని ఇంటి నుంచి కొత్త కొండకు ఎడ్ల బండి రథం మకర సంక్రాంతి రోజున వెళ్లడం అనవాయతీగా వస్తుంది. ఈ ఏడాది సైతం ఎడ్ల బండి రథాన్ని అందంగా అలంకరించారు. శివ సత్తుల నృత్యాలు, మహిళల కోలాటాల నడుమ ఎడ్ల బండి రథాన్ని కొత్తకొండకు గ్రామస్తులు అంగరంగ వైభవంగా సాగనంపారు. బండెనుక బండి కట్టి పదహారు బండ్లు కట్టి అనే చందంగా కొత్తపల్లి నుంచి కొత్తకొండకు వెళ్లిన ఎడ్లబండ్లు రథాలను తలపించాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది సైతం సుమారు 72 వరకు ఎడ్లబండ్లను బంతిపూలతో వివిధ రంగులతో అందంగా అలంకరించి రథాలుగాతీర్చిదిద్దారు. కొత్తకొండ వరకు సాగిన ఎడ్ల బండి రథాలను తిలకించేందుకు ప్రజలు దారి వెంట బారులు తీరారు. హిందూ, ముస్లిం అనే భేదం లేకుండా ఎడ్ల బండ్లతో వచ్చి ఆలయ ప్రదక్షిణలు చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మకర సంక్రాంతి పర్వదినాన దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఈవో కిషన్ రావు వారికి శేష వస్త్రాలు సమర్పించి స్వామి వారి మెమొంటోను ప్రధానం చేశారు. అంతకుముందు త్రిశూల చౌరస్తాను ప్రారంభించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొత్తకొండ ఆలయ అభివృద్ధిలో భాగంగా మాడ వీధులు, ఇతరత్ర అభివృద్ధి పనులకోసం రూ. 70 కోట్లు నిధులు మంజూరు చేసిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భక్తుల సౌకర్యార్థం ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. భక్తులకు అందుబాటులో వైద్య సిబ్బంది ఉండి మందులు పంపిణీ చేశారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా అంబులెన్స్ ను అందుబాటులో ఉంచారు. దీంతోపాటు జాతరలో అగ్నిమాపక సిబ్బంది సైతం అందుబాటులో ఉన్నారు. జాతర లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. జూదం, మట్కా, గుట్కా, నాటుసారా లేకుండా పూర్తిస్థాయిలో పోలీసులు నియంత్రించారు. కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి తో పాటు మరో ఇద్దరు ఏసీపీలు పదిమంది సీఐలు, 25 మంది ఎస్సైలు, 350 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొని సేవలందించారు.

# వేములవాడ అభివృద్ధికి శ్రీకారం

**-మొదటిపేజీ తరువాయి** : వేములవాడలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. ఆలయాల అభివృద్ధి.. భావోద్వేగాలు, ఆచారాలతో ముడిపడి ఉంది. ఈనెల 18న మేడారంలో క్యాబినెట్ భేటీ జరుగుతుంది. 19న మేడారం ఆలయాన్ని సీఎం పునఃప్రారంభిస్తారు. పుష్కరాల దృష్ట్యా గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సీతక్క తెలిపారు. కేసీఆర్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఆలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తోందని వ్యాఖ్యానించారామె. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. బీఆర్ఎస్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. మేడారం సమ్మక్క - సారక్క, వేములవాడ ఆలయాల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ఏకకాలంలోనే నిధులు కేటాయించారని ప్రస్తావించారు మంత్రి. సమ్మక్క - సారలమ్మ చరిత్ర, ప్రత్యేకతను శిలలపై రాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో రాజన్నను దర్శించుకుంటే నష్టం అంటూ దుష్ప్రచారాలు చేశారని అన్నారు. వేములవాడ రాజన్నను ఎంతోమంది భక్తులు తమ ఇంటి ఇలవేల్పుగా కొలుస్తారని తెలిపారు సీతక్క. ప్రస్తుతం.. వేములవాడకు భారీగా భక్తులు తరలివచ్చి రాజన్నకు మొక్కులు సమర్పిస్తుంటారని పేర్కొన్నారు. రాజన్నపై నమ్మకంతోనే ఇంతమంది భక్తులు ఆలయానికి వస్తున్నారని వెల్లడించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారిని భక్తులు కొలుస్తుంటారని తెలిపారు. తెలంగాణ సార్వత్రిక ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను వేములవాడ రాజన్నను దర్శించుకున్నామని గుర్తుచేశారు. అలాగే, మేడారం సమ్మక్క - సారక్క అమ్మవార్ల నుంచి పాదయాత్ర ప్రారంభించామని తెలిపారు. ఏ దేవాలయాల ప్రత్యేకత వాటికి ఉంటుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# చట్టవిరుద్ధంగా వాకీటాకీల విక్రయం

**-మొదటిపేజీ తరువాయి** : వినియోగదారుల రక్షణ, టెలికాం చట్టాలను ఉల్లంఘించి పలు ఈ-కామర్స్ సంస్థలు నిబంధనలకు అనుగుణంగా లేని ఉత్పత్తులను లిస్ట్ చేసి విక్రయిస్తున్నట్లు సీసీపీఏ గుర్తించింది. సాధారణంగా 446.0-446.2 బ్యాండ్‌లోని పర్సనల్ మొబైల్ రేడియోలకు మాత్రమే లైసెన్స్ మినహాయింపు వర్తిస్తుంది. మిగతా వాటి దిగుమతి, విక్రయాల కోసం తప్పనిసరిగా ఎక్విప్‌మెంట్ టైప్ అప్రూవల్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేగాక, లైసెన్సింగ్ నిబంధనలకు సంబంధించిన వివరాలను కూడా విక్రయదారులు స్పష్టంగా తెలియజేయాలి. అయితే, ఫ్లిప్‌కార్ట్ , అమెజాన్ , మీషో , జియో మార్ట్ తదితర ఈ-కామర్స్ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘించి నట్లు అఅఖం తెలిపింది. లైసెన్స్ మినహాయింపు ఫ్రీక్వెన్సీ రేంజ్ దాటి ఉన్న వాకీ టాకీలను ఈ కంపెనీలు విక్రయించినట్లు పేర్కొంది. ఇందుకు గానూ మీషో, మెటా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ సంస్థలకు రూ.10లక్షల చొప్పున జరిమానా విధించింది. చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో, మాస్క్‌మ్యాన్ టాయ్స్ సంస్థలకు రూ.లక్ష చొప్పున్న ÷న్ వేసింది. వీటిలో మీషో, మెటా, చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో ఇప్పటికే పెనాల్టీలు చెల్లించినట్లు సీసీపీఏ వెల్లడించింది.

# ఖమ్మంలో మాయావతి 70వ జయంతి వేడుకలు

-బహుజన రాజ్య సాధనకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి : కృష్ణయ్య

ఖమ్మం, జనవరి 16(తెలంగాణ పత్రిక :)

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ భవన్‌లో బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ మాయావతి 70వ జయంతి ఉత్సవాలను ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల పార్టీ కమిటీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి అనితా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, కాన్షీరాం సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన మాయావతి అణగారిన వర్గాలకు రాజ్యాధికారం అందించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి అనితా రెడ్డి మాట్లాడుతూ, ధర్నాలు--రాస్తారోకోలకే పరిమితం కాకుండా ఓటు అనే ఆయుధంతోనే బహుజన రాజ్యాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. జనకళ్యాణ్ దివస్ కార్యక్రమాన్ని ఉద్యమ రూపంలో చేపట్టాలని సూచించారు. సంక్రాంతి పర్వదిన వేడుకల మధ్య కూడా మాయావతి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించడంలో పాల్గొన్న కార్యకర్తలందరికీ నాయకులు జై భీమ్ అంటూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు జిల్లాల జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జీలు, నియోజకవర్గ స్థాయి నాయకులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.




# మేకల తండాలో సంక్రాంతి సంబరాలు

-సంప్రదాయం, సంస్కృతి, సౌభ్రాతృత్వం
-పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించిన బానోత్ లక్ష్మి బద్రు నాయక్

తెలంగాణ పత్రిక జనవరి 16ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

తిరుమలాయపాలెం మండలం మేకల తండ గ్రామపంచాయతీ లో సంక్రాంతి పండుగను పురస్కరించును రంగుల రవ్వలతో సంప్రదాయ ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించింది పల్లె.పల్లె వాతావరణం అంతా పండుగ శోభతో ఉట్టిపడుతూ ప్రతి ఇంటి ముందు వేసిన అందమైన ముగ్గులు సంక్రాంతి సందడిని మరింత. పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా ముగ్గుల పోటీ నిర్వహించగా గ్రామంలోని మహిళలు యువతలు ఉత్సాహంగా పాల్గొని కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే





ముగ్గులు గ్రామానికి కొత్త కలలను తీసుకొచ్చాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుమలాయపాలెం అదనపు ఎస్ఐ రామలింగారెడ్డి విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించి, గ్రామీణ పండుగల ప్రాముఖ్యతను కొనియాడారు. సంక్రాంతి వంటి పండగలు సమాజంలో ఐక్యతను పెంపొందించి సంప్రదాయాలను తరతరాలకు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు వార్డు సభ్యులు యువజన సంఘాల ప్రతినిధులు మహిళా సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొని సంబరాలను విజయవంతం చేసినారు. మేకల తండ గ్రామపంచాయతీలు నిర్వహించిన ఈ సంక్రాంతి వేడుకలు పల్లె సంస్కృతికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో బానోత్ బాబురావు బానోత్ బుజ్జి బానోతు వీరమ్మ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రంగవల్లులతో, గొబ్బెమ్మలతో హరివిల్లుగా మారిన పల్లె అందాలు

-గ్రామ గ్రామాన కనువిందు చేసిన సంక్రాంతి సంబరాలు..
-పిండి వంటల తయారీలో నిమగ్నమైన మహిళలు..
-గ్రామ గ్రామాన అలరించిన రంగవల్లుల పోటీలు..

వీణవంక ప్రతినిధి, జనవరి 16( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన హిందూ భక్తులు, ఆచార వ్యవహారాలను సంప్రదాయాలకు అనుగుణంగా సంక్రాంతి సంబరాలను , భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాన్ని కలుపుకొని, కుటుంబ సమేతంగా సంతోషంగా జరుపుకున్నారు. భోగి పర్వదినాన భోగి మంటలు వేస్తూ, చిన్నపిల్లలకు రవి గ్రహ అనుగ్రహానికి భోగి పళ్ళు పోస్తూ స్నానాన్ని చేయించడం, వైష్ణవ ఆలయాలలో గోదాదేవి రంగన్నదుల కళ్యాణాన్ని చేయించడం వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తూ, ఇండ్ల ముందు రంగవల్లులు వేస్తూ,పల్లెలను అందాల హరివిల్లుగా మారుస్తూ, భోగి, సంక్రాంతి రోజున ఇండ్ల ముందు రంగవల్లులు వేస్తూ, గృహం ముందు వాకిళ్ళలో ఆవు పేడతో గొబ్బెమ్మను తయారుచేసి, పసుపు కుంకుమ






వేస్తూ, గరకపోసలు, పిండి కూర పూసలు పెడుతూ, గొబ్బెమ్మలకు నవధాన్యాలను సమర్పిస్తూ, సమస్త కార్యాలలో విజయోస్తు కలగాలని, సూర్య భగవానున్ని వేడుకుంటూ, ఇంటిలో పసందైన వంటకాలు చేసుకొని, పిండి వంటకాల తయారీలో కుటుంబంతో కలిసి సంతోష సంబరాలతో గడిపారు. సూర్యుడు ధనస్సు రాశి నుండి మకర రాశి కు వెళ్లి పర్వదినాన మకర సంక్రాంతి జరుపుకోవడం విశేషం. సూర్యుడు 12 రాశులలో ఒక్కొక్క నెల సంచరిస్తూ, సంక్రాంతి పర్వదినాన మకర రాశిలో సూర్యుడు ప్రవేశించడాన్ని మకర సంక్రాంతిగా జరుపుకోవడం అనాదిగా వస్తున్న హిందూ ఆచారం. మరుసటి దినం కనుమ రోజున ఇంట్లో ఉన్నటువంటి పశువులను శుద్ధిగా స్నానం చేయించి, అలంకరించి, గోమాతకు, వ్యవసాయానికి పనికి వచ్చే ఎద్దులను పుష్పాలతో, కొమ్ములను రంగులతో అలంకరించి, ఎద్దుల పోటీలను నిర్వహించడం ఆంధ్రలో, తమిళనాడులో జల్లికట్టు పేరుతో సాంప్రదాయంగా జరుగుతుండడం విశేషం. పంట చేతికొచ్చిన శుభవేళ ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంక్రాంతి వేడుకలను, కోడిపందాలతో, కొత్త అల్లుళ్లను ఆహ్వానించి 101 పిండి వంటకాలతో మర్యాద చేయడం ఆనవాయితి. తెలంగాణలో బతుకమ్మ, దసరా, దీపావళి ఉత్సవాల మాదిరిగా, ఆంధ్రప్రదేశ్లో సంక్రాంతి ఉత్సవాలు వైభవంగా సాగుతాయి.

# గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలి

-కొమ్ము రమేష్ పాటకు పాతికేళ్లు సన్మాన సభలో ఎస్సై జగదీష్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శీను

తెలంగాణ పత్రిక జనవరి 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీల్లో భారీగా మహిళలు పాల్గొన్నారు సాయంత్రం జరిగిన సభలో తిరుమలాయ పాలెం మండల ఎస్సై జగదీష్ పాల్గొని ప్రసంగించారు ఈ యొక్క సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిరుపేద కుటుంబంలో పుట్టి కళాకారుడుగా రాణిస్తూ గుంటూరులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలో కొత్తపల్లి కొత్తపల్లి శేషు గారి దర్శకత్వంలో మహాశయులు మళ్లీ పుట్టండి అనే లఘు చిత్రానికి ఉత్తమ లఘు చిత్రం గా అవార్డు రాటవం జరిగింది ఇందులో నటించిన కొమ్ము రమేష్ అజిత లకు అవార్డు రావడం మన గ్రామానికి మండలానికి గర్వకారణం అని ఆయన అన్నారు అట్లాగే దొడ్డి కొమరయ్య సినిమా దర్శకుడు మహాలంక సేనాపతి గారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారధిగా కొమ్ము రమేష్ ప్రపంచ వేదికల మీద రాష్ట్రములో జిల్లాలో గ్రామాలలో జానపద కళల్లో గత 25 సంవత్సరాల నుండి వందల వేల ప్రోగ్రామ్స్ ఇస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న రమేష్ ని అభినందించడం జరిగింది పోస్టల్ డిపార్ట్మెంట్ జాతీయ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ జూగుంట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో జరిగే రుగ్మతలు వివక్షలపై పాట పాడుతూ చిత్రాలు నటిస్తూ ప్రజలను చైతన్యం పరుస్తున్న గాయకుడు నటుడుగా కొమ్ము రమేష్ కొమ్ము అజిత అని కొనియాడారు సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ కొమ్ము రమేష్ తన చిన్నతనం నుంచే పేద ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను తన పాటలు ఆటలు ఆడుతూ సమాజాన్ని జాగృతం చేయడంలో కీలకపాత్ర పోషించాడని ఆయన అన్నారు అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ఎస్ఐ జగదీష్ గారు బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది. ప్రథమ బహుమతి కొమ్ము లెనిన్ కుమారి రెండవ బహుమతి పి నాగజ్యోతి మూడో బహుమతి టి అశ్విని నాలుగో బహుమతి కొమ్ము కృష్ణవేణి ఐదో బహుమతి కొమ్ము వెన్నెల అందజేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి వెగనాటి మంగతాయారు దొండేటి సుగుణమ్మ



వారితోపాటు సర్పంచ్ ధారావత్ సుజాత సర్పంచి కామల్ల సువార్త సర్పంచి చిర్ర నర్సమ్మ సర్పంచి ఆరంపుల వినోద సోషల్ యాక్టివిటీ మట్టి ప్రసాద్ ఐకెపి ఎపిఎం కలకోట సంపత్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కొమ్ము వెంకట బిక్షమయ్య ప్రముఖ కవి లెనిన్ శ్రీనివాస్ కొలిచలం స్వామి నిర్సుల వెంకటేష్ కొమ్ము వీరబాబు జబర్దస్త్ డైరెక్టర్ పెరుగు విజయ్ కుమార్ అబ్దుల్ రెహమాన్ సామ్రాజ్యం జయ వీరితోపాటు రాత్రి నిర్వహించిన దుంధాం కార్యక్రమంలో కళాకారులు ఆడి పాడిన పాటలను ప్రజలు అలరింపజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలబోయిన ముత్తయ్య కొమ్ము వెంకన్న బొజ్జ ముత్తయ్య కొలిచలం స్వామి పప్పుల ఉపేందర్ ప్రసాద్ దొండేటి నిర్మల్ రావు పిట్టల పాపారావు రామనబోయిన రవి సోమ పొంగు రాము తదితరులు పాల్గొన్నారు

## పల్లె పల్లె నా సంక్రాంతి రంగుల హరివిల్లు

(( తెలంగాణ పత్రిక విలేకర్ దత్తు))

తెలంగాణ పత్రికా రైకోడ్ మండల్



సంక్రాంతిపండుగను పురస్కరించుకొని ప్రతి పల్లె పల్లెనా వాడల్లో రంగుల ముగ్గులు కనిపిస్తాయి. తెలువారి పండుగలో సంక్రాంతి పండుగను ఎంతో సంబరాలతో సంతోషంగా జరుపుకుంటారు. రుచికరమైన వంటలతో ఆహా అనే విధంగా భోజనాలు ఏర్పాటు చేసుకుంటారు. బందు బలగాలను పిలిపించుకొని సంబురాళ్ళతో సందడి వాతావరణం ప్రతి పల్లెల్లో సంక్రాంతి కనిపిస్తుంది.

## కాకరవాయి గ్రామ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మర్రి రవీందర్ రెడ్డి





తెలంగాణ పత్రిక జనవరి 16ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

మండల పరిధిలోని కాకరవాయి ప్రజలందరికీ కాకరవాయి గ్రామ సర్పంచ్ కి నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. తెలియజేసిన మర్రి రవీందర్ రెడ్డి మామిడి తోరణాలు, ముత్యాల ముగ్గులు, పిండి వంటలతో ఇళ్లు కళకళలాడాలి. మీ కుటుంబంలో ఆరోగ్యం, ఐశ్వర్యం విరబూయాలి. ఆనందాలు, సంతోషాల నడుమ ఈ సంక్రాంతి పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని మర్రి రవీందర్ రెడ్డి గారు మరియు 11వ వార్డు సభ్యులు కొంగర వీరాంజనేయులు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా కాకరవాయి గ్రామం అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలని ఆదర్శ గ్రామంగా ఉండాలని తనవంతుగా గ్రామానికి సంబంధించిన ఎలాంటి సహకారం అందించడానికి అయినా సిద్ధంగా ఉన్నానని మరి రవీంద్ర రెడ్డి గారు ప్రకటించారు.

## సగర సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

-శ్రీరాములపేట గ్రామ అధ్యక్షులు దేవునూరి రాజేందర్..

వీణవంక ప్రతినిధి, జనవరి 16( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలోని శ్రీరాముల పేట గ్రామంలో రాష్ట్రస్థాయి సగర ఉప్పర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. గ్రామ సగర సంగ అధ్యక్షుడు దేవునూరి రాజేందర్ మాట్లాడుతూ.. సగర బంధువులందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సగరుల ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ సగరుడు పాటుపడాలని పిలుపునివ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సగర సంఘ జిల్లా కమిటీ దేవునూరి శ్రీనివాస్, కట్ట రాజు,కాటిపెల్లి కుమారస్వామి జిల్లా మాజీ అధ్యక్షులు ఏరుకొండ ప్రసాద్, శ్రీరాముల పేట గ్రామ ఉపాధ్యక్షులు కురిమిళ్ళ మల్లయ్య, కోశాధికారి దేవునూరి రఘు,కురిమిళ్ళ మను,రాజ్ కుమార్,రాములు సగర బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణ మహోత్సవం

-కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన వైష్ణవ భక్తులు..



వీణవంక ప్రతినిధి, జనవరి 16( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని మామిడాలపల్లి, వీణవంక వైష్ణవ దేవాలయాలైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగి పర్వదినాన గోదాదేవి రంగనాదుల కళ్యాణ మహోత్సవాన్ని మామిడాలపల్లి, వీణవంక దేవాలయాలలో వైష్ణవ భక్తుల సమక్షంలో కన్నుల పండుగ జరిపారు. వీణవంక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేదశ్రీ గూడ జగదీశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సతీష్ కుమార్ ఆచార్యుల చేతుల మీదుగా గోదాదేవి, రంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని సాయంత్రం సమయాన అంగరంగ వైభవంగా జరిపారు. భోగి పర్వదినాన వైష్ణవాలయాలలో ప్రత్యేక పూజలతో, దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో వైష్ణవ భక్తులు, గ్రామపుర ప్రముఖులు, వెంకటేశ్వర స్వామి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATREKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## మైనార్టీ గురుకులాల్లో ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 16( తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి గాను ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ఐడీఓసీ క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, ముస్లిం మైనారిటీ విద్యార్థులు తమ పిల్లలను మైనారిటీ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి, అలాగే గురుకుల కళాశాలల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేర్పించుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గురుకులాల్లో నాణ్యమైన, ఉచిత విద్యతో పాటు సమగ్ర వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెంలో బాలికలు, బాలురు, బూర్గంపాడు బాలికలు, భద్రాచలం బాలురు, అశ్వారావుపేట బాలికలు, ఇల్లందు బాలికల కోసం ప్రత్యేకంగా మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఆయా గురుకులాల్లో ఐదవ తరగతి నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ వరకు అడ్మిషన్లకు అర్హులైన ముస్లిం మైనారిటీ విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అభివృద్ధి అధికారి కే. సంజీవరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ఎల్‌సీ ఎం.జే. అరుణ కుమారి, ఉమ్మడి ఖమ్మం జిల్లా విజిలెన్స్ అధికారులు కే. సీతారాములు, ఎం.ఏ. రవూఫ్, జిల్లాలోని మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా, మైనారిటీ గురుకులాల ద్వారా లభించే నాణ్యమైన ఉచిత విద్యావకాశాలపై అవగాహన కల్పించేందుకు అడ్మిషన్ల ప్రచార సాధనంగా రచించిన ఆడియో, వీడియో పాటలను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో ప్రారంభించారు.

**గమనిక:**

తమ పిల్లలను మైనారిటీ గురుకులాల్లో చేర్పించేందుకు పూర్తి వివరాల కోసం సంబంధిత పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

## ఘనంగా గ్రామం పుట్టినరోజు వేడుకలు

**-పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**




పాపన్నపేట, ప్రతినిధి జనవరి 16:(తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని లక్ష్మీ నగర్ గ్రామంలో ప్రతి ఏటా సంక్రాంతికి గ్రామస్తులు గ్రామం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ఈసారి కూడా గ్రామానికి 78వ పుట్టినరోజు వేడుక గురువారం ఘనంగా నిర్వహించారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ విచ్చేసి ముందుగా గ్రామంలోని రామాలయంలో నిర్వహించిన పూజలో పాల్గొన్న అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కేక్ కోసి గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, లక్ష్మీనగర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. సర్పంచ్ విజయదుర్గా నాని, ఉప సర్పంచ్ విజయ్ చంద్ర మండల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో

**-చిన్నారులకు గాలిపటాలు పంపిణీ**

పాపన్నపేట, ప్రతినిధి జనవరి16: (తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన పాపన్నపేటలో సంక్రాంతి పండుగ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లందేశి శ్రీనివాస్ శుక్రవారం రోజు చిన్నారులకు గాలి పటాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఉప సర్పంచ్ ఎండీ. ఖలీం, నాయకులు దోసని సంగమేశ్వర,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు నాయికోటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలు

**-పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన గ్రామ సర్పంచ్ కూరెళ్ల నాగమణి వెంకటాచారి**

మాడుగులపల్లి/నల్గొండ/జనవరి 16:(తెలంగాణ పత్రిక):-



మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన కబడ్డీ పోటీలో గెలిచిన వారికి బహుమతులు గ్రామ సర్పంచ్ కూరెళ్ల నాగమణి వెంకటాచారి ఉప సర్పంచ్ నాతాల కరుణాకర్ రెడ్డి, అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆటలు అనేవి మానసిక ఆందోళనకు శారీరతో దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని వారన్నారు. సంక్రాంతి సందర్భంగా గ్రామంలో ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు అన్నారు. వార్డు మెంబర్స్ కొండ ఎల్లమ్మ, నామ మల్లికార్జున్, నక్క నాగరాజు, చిరుమర్తి గ్రామ శాఖ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లోజు ప్రసాద్, నక్క సైదులు, కొండ నాగార్జున, కొండ దాసు, నెమోజు రామ్మూర్తి, నక్కల ఎర్ర పిచ్చయ్య, నక్కల దుర్గయ్య, తండు సైదులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి సలీం, సంక్రాంతి సంబరాల ఆర్గనైజర్స్, మల్లికార్జునన్, ఆకటి రాజశేఖర్, ఎంఏ జబ్బర్, తండు మట్టయ్య, మండల సురేష్,, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి గ్రామ ప్రజలకు వారి కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 50 సంవత్సరాల చరిత్ర కలిగిన వీణవంక మినీ మేడారం వన జాతరకు ఏర్పాట్లు సిద్ధం

**-జాతర నిర్వాహకులు,యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి..**

వీణవంక ప్రతినిధి, జనవరి 16, ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రం లోని మినీ మేడారం గా పిలువబడే సమ్మక్క సారమ్మ జాతర పనులను యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి గ్రామస్థులతో కలిసి కొబ్బరి కాయ కొట్టి జాతర పనులను ప్రారంభించారు.వీణవంక మండల కేంద్రంలో మినీ మేడారంగా పిలవబడే సమ్మక్క సారలమ్మ జాతర 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద మొత్తంలో ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్వాహకులు యాప్ టీవీ అధినేతపాడి ఉదయనందన్ రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1976 వ సంవత్సరంలో ప్రారంభమైన సమ్మక్క సారలమ్మ జాతర నిర్విరామంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు మినీ మేడారంగా సంస్కృతిని సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా ఉత్సవాలు జరిగేలా ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీటితోపాటు వసతి సౌకర్యం వైద్య సౌకర్యము ఏర్పాటు చేయడం జరుగుతుందని భక్తులందరూ సమ్మక్క సారలమ్మను దర్శించుకుని వెళ్లాలని కోరారు. వారి వెంట వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నారం గ్రామంలో వాలీబాల్ పోటీల నిర్వహణ

**-విజేతలకు నగదు బహుమతులు ఫస్ట్ ప్రైజ్ 2000 రూపాయలు**

**-సెకండ్ ప్రైజ్ 1000 రూపాయలు**

పాపన్నపేట్, ప్రతినిధి జనవరి 16:(తెలంగాణ పత్రిక)



పాపన్నపేట పేట మండల పరిధిలోని అన్నారం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వాలీబాల్ పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్ గ్రామీణ క్రీడా ప్రతిభకు వేదికగా నిలిచింది. పోటీల్లో అన్నారం గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన జట్లు పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన మ్యాచ్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగడంతో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లను ప్రోత్సహించారు. ఫైనల్ పోటీలో విజయం సాధించిన జట్టుకు 2000 రూపాయలు నగదు బహుమతి, రెండో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.1000 నగదు బహుమతి అందజేశారు. బహుమతుల ప్రదాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన నాయకులు పాల్గొని ఆటగాళ్లను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గ్రామీణ యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ఈ వాలీబాల్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాల వల్ల యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణతో పాటు ఐక్యత పెరుగుతుందని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీలు అన్నారం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, పండుగ సంబరాలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి.

## సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు

**-సిజంట ఫర్టిలైజర్ అండ్ కెమికల్స్ వారి ఆధ్వర్యంలో**

పాపన్నపేట, ప్రతినిధి జనవరి 16:(తెలంగాణ పత్రిక)




పాపన్నపేట మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆరేపల్లి గ్రామంలో సింజంట ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి వారి ప్రతినిధులు అశోక్ గారు మరియు గ్రామ సర్పంచ్ రజిత ఉప సర్పంచ్ రేష్మ వార్డు సభ్యులు బహుమతులు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో 19వ వార్డుకు రూ.1.70 కోట్ల అభివృద్ధి నిధులు

**-మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్**

సదాశివపేట, జనవరి 16, (తెలంగాణ పత్రిక )



సదాశివపేట పట్టణంలోని 19వ వార్డు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం గణనీయమైన నిధులు కేటాయించిందని వార్డ్ మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల కాలంలోనే తన వార్డుకు టీయూఎఫ్ఐడీసీ (ఖఖీ×ఱజ) నిధుల కింద మొత్తం రూ. 1.70 కోట్లను మంజూరు చేసినందుకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి గార్లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్లూరి నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే ఇంత పెద్ద మొత్తంలో నిధులు సాధ్యమయ్యాయంటే అది ప్రజాప్రతినిధులపై ఉన్న నమ్మకం, ప్రభుత్వ అభివృద్ధి దృక్పథానికి నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున రాబోయే రోజుల్లో కూడా వార్డు ప్రజల అవసరాల కోసం మరిన్ని నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. రూ. 1.70 కోట్ల నిధులలో రూ. 75 లక్షలను శాస్త్రి రోడ్ అభివృద్ధికి, రూ. 20 లక్షలను సాయిరాం షాపింగ్ మాల్ రోడ్ నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. అలాగే జాతీయ రహదారిలో సీసీ డ్రెయిన్ నిర్మాణానికి రూ. 20 లక్షలు, సుభాష్ రోడ్డులో సీసీ రోడ్‌తో పాటు లైటింగ్ ఏర్పాట్లకు మరో రూ. 50 లక్షలు వినియోగిస్తున్నామని వివరించారు. మిగిలిన నిధులతో వార్డులో అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరుస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే ఈ స్థాయిలో అభివృద్ధి సాధ్యమైందని, సదాశివపేట పట్టణం సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరుగుతుందని పట్లూరి నాగరాజు గౌడ్ స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి ప్రయాణానికి మరింత బలం చేకూర్చాలని ఆయన పట్టణ, వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ముగిసిన కేపీఎల్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

కరీంనగర్ టౌన్,జనవరి16(తెలంగాణ పత్రిక)




నగరంలోని 18వ డివిజన్ కొత్తపల్లిలో గత 3 రోజులగా కేపీఎల్ క్రికెట్ లీగ్ టోర్నమెంటును డివిజన్ కి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు సిరిపురం శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రికెట్ పోటీలు ముగిసిన నేపథ్యంలో కేపీఎల్ క్రికెట్ ముగింపు వేడుకలకు జిల్లా మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వేడుకలకు వచ్చిన అతిథులకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలను అందించి శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం గెలుపొందిన విన్నర్, రన్నర్లకు కప్పుల తోపాటు చెక్కులను అందజేశారు. దాంతోపాటు వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన టీం సభ్యులకు మేమెంటోలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ క్రీడల ద్వారా ప్రతి ఒక్కరు శారీరకంగా, మానసికంగా బలంగా తయారువుతారన్నారు. గెలుపోటములు సహజంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, టోర్నమెంట్ నిర్వాహకులు సిరిపురం శ్రీకాంత్, కొత్తపల్లి మాజీ చైర్మన్ రుద్ర రాజు, మాజీ కార్పొరేటరు వంగపల్లి రాజేందర్ రావు, మాజీ జెడ్పీకో ఆప్షన్ సభ్యులు జామీలుద్దీన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎస్ కే బాబా, జేరిపోతుల మొండయ్య, శెట్టి పెల్లి ప్రభాకర్, కట్ల సుధాకర్, జేరిపోతుల శ్రీకాంత్, నాయకురాలు రుద్ర రాధ , శ్రీకాంత్ యువసేన సభ్యులు గాజుల విధాత్, శ్రీపురం శ్రీనాథ్ , రమేష్, నాని, సాయి ,అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వ్యక్తిగత నిర్ణయాలు తీసుకునే అధికారం లేదు

- పార్టీ సిద్ధాంతాలను వ్యతిరేకిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయి
- కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్

కరీంనగర్ టౌన్,జనవరి16(తెలంగాణ పత్రిక)ద

డిసిసి కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రెస్ మీట్ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ద్వారా నియమితులైన నేను నేడు కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులుగా గత కొన్ని రోజులుగా నగరంలో చోటు చేసుకుంటున్న కొన్ని పరిణామాలపై స్పందించడం జరుగుతుందని,కాంగ్రెస్ పార్టీలో నియమ నిబంధనలు ఉన్నాయి.కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వ్యక్తిగత నిర్ణయాలు తీసుకునే అధికారం లేదు కరీంనగర్ పట్టణంలో గత రెండు మూడు రోజుల నుంచి జరుగుతున్న కొన్ని సంఘటనలు నా దృష్టికి వచ్చినాయి వాటిని ఈ పత్రిక విలేకరుల సమావేశం ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నానని, కాంగ్రెస్ పార్టీలోకి ఎవరైనా రావాలనుకుంటే వారిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తాము వారిని స్వాగతిస్తాము.పార్టీలోకి రావాలనుకునే వారికి పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తారు. కాంగ్రెస్ పార్టీ యొక్క ఆలోచన, నిర్ణయాలు అధిష్టానం అనుమతితో ఏ కార్యక్రమమైనా నిర్వహించడం జరుగుతుంది.టికెట్లు కేటాయింపుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఆదేశానుసారం ఈ కరీంనగర్ నగరపాలక సంస్థకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ బీఫాంలో టికెట్లకు విషయం సంబంధించి పెద్దలు ఒక కమిటీ వేయడం జరుగుతుంది.ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు, రాష్ట్ర మంత్రుల అనుమతితో ఎమ్మెల్యేలు, పెద్ద నాయకులతో కమిటీ ఏర్పాటు చేసి సర్వే ప్రకారంగా వచ్చిన పేర్లను పరిశీలించి కుల,




మత గెలుపు ప్రాతిపదికన అన్నిటిని పరిగణలోకి తీసుకొని టికెట్లు నిర్ణయించడం జరుగుతుంది. ఎవరైనా టికెట్లు ఇస్తాము, టికెట్ మీకే వస్తుంది, టికెట్ మీకు కన్ఫర్మ్ అయింది అని ప్రకటనలు చేస్తే వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తామని,కాంగ్రెస్ పార్టీలో టికెట్లు కేటాయింపు గురించి ఇప్పటివరకు ఎలాంటి కార్యాచరణ ప్రారంభించలేదు.గెలుపు గుర్రాలను ప్రకటించే ముందు స్థానిక కాంగ్రెస్ నాయకత్వాన్ని సమావేశపరిచి వారితో సమన్వయం చేసుకొని రాష్ట్రం మరియు జిల్లా నాయకత్వం ఆదేశానుసారం ముఖ్య నేతలతో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ టికెట్లు ప్రకటించడం జరుగుతుంది. దీనికి విరుద్ధంగా ఎవరైనా టికెట్ మీకే వచ్చింది మీకు బిఫామ్ వస్తుంది అని ప్రకటిస్తే దాన్ని ఎవరూ నమ్మవద్దు, పార్టీ అధ్యక్షులు పార్టీ కండువా కప్పి స్వాగతించినప్పుడే వారు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినట్లుగా భావించవలసి ఉంటుంది.కాంగ్రెస్ పార్టీ మన అందరిదీ, రాబోయే రోజుల్లో బల్దియా పై కాంగ్రెస్ జెండా ఎగర వెయ్యాలంటే అందరూ సమిష్టిగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీకి పని చేయవలసి ఉంటుందని తెలియజేస్తున్నాను.ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా గాని పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా గాని ధర్నాలు రాస్తారోకోలు చేసినట్లయితే వారిపై పార్టీ క్రమశిక్షణ చర్యల కింద కఠిన చర్యలు తీసుకోబడతాయి. కొత్తగా పార్టీలోకి రావాలనుకునే వారిని ఏ విధంగా ఆహ్వానించాలి ఎవరు గెలుస్తారు అనే విషయాలకు సంబంధించి త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేసి కార్యచరణ ప్రకటించడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,బోనాల శ్రీనివాస్, అహ్మద్ అలీ, మునిగంటి అనిల్, కుర్ర పోచయ్య, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, ఇమ్రాన్, రోళ్ళ సతీష్, జ్యోతి రెడ్డి, కొట్టే ప్రభాకర్, వీర దేవేందర్, కొండ హరీష్, తోట అంజయ్య, దీకొండశేఖర్, పెంట శేఖర్, వసీం, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధి



-సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, పర్యవేక్షణతో నిధులు
-వేములవాడ లో రాజన్న ఆలయ విస్తరణ, మేడారంలో సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం
-మంత్రి సీతక్క
-భీమేశ్వర ఆలయంలో పూజలు, కోడె మొక్కు చెల్లింపు

వేములవాడ, జనవరి, 16, తెలంగాణ పత్రిక.

భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి, విస్తరణ పనులను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేయిస్తుందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. వేములవాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంత్రి సీతక్క శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి సీతక్క ఆలయానికి రాగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు, అధికారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా కోడె మొక్కు చెల్లించుకొని, భీమేశ్వర స్వామి వారికి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. గాయత్రి మాతను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మంత్రికి స్వామి వారి ప్రసాదం అందజేసి, వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అత్యంత భక్తుల రద్దీ ఉండే ఆలయాల అభివృద్ధి, విస్తరణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివరించారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ పనుల విషయమై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, లక్ష్మణ్ కుమార్ సీఎం దృష్టికి తీసుకెళ్లగా, సీఎం, మంత్రులు హాజరై ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. రూ. 150 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని





పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన వసతులు, దర్శన భాగ్యం త్వరలోనే అందుబాటులోకి రానున్నదని తెలిపారు.అలాగే మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల పునర్నిర్మాణం, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని తెలిపారు. ఆదివాసి పూజారులు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా గద్దెల పునర్నిర్మాణం, వివిధ అభివృద్ధి పనులు వందల ఏండ్ల పాటు నిలిచిపోయేలా.. రెండు వందల కోట్ల రూపాయలకు పైగా మంజూరు చేసి.. రానున్న తరాలకు చరిత్ర తెలిసేలా పనులు సీఎం రేవంత్ రెడ్డి చేయించారని వివరించారు. ఈ నెల 18వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు మేడారం రానున్నారని, అక్కడే కేబినెట్ సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఈ నెల 19వ తేదీన మేడారం జాతర పనులను సీఎం, మంత్రులు ప్రారంభిస్తారని వెల్లడించారు. మేడారం జాతరకు ముందు రాజన్న ఆలయాన్ని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని, అందులో భాగంగానే తాను ఇక్కడికి వచ్చానని వివరించారు. మేడారం జాతరకు అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు స్వాగతం పలికామని, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తల్లులను దర్శించుకోవాలని కోరారు. లిరూ. 150 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ..లిరూ. 150 కోట్ల నిధులతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులకు ప్రజా ప్రభుత్వంలోని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాజన్న భక్తులకు వేగంగా స్వామి వారి దర్శనం, మెరుగైన వసతులు కల్పించేలా పనులు సాగుతున్నాయని వివరించారు. ఈ ప్రాంతంపై ప్రత్యేక ఆసక్తి, చొరవతోనే సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. మేడారంలో కూడా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని తెలిపారు. మేడారంలో మొక్కులు చెల్లించుకునే ముందు వేములవాడ కు రావడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వంలో ఆలయాల నిర్మాణం, విస్తరణ పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, ఏ ఎస్పీ రుత్విక్ సాయి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చిట్కూల్ చముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 16 జనవరి

జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు కుటుంబ సమేతంగా చిట్కూల్ చముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిట్కూల్ గ్రామ పరిధిలోని ప్రసిద్ధ శ్రీ చముండేశ్వరి అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రజలకు శాంతి, సుఖసంతోషాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో స్నేహపూర్వకంగా ముచ్చటించి, వారి క్షేమసమాచారాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎస్పీ గారికి తీర్థప్రసాదాలు అందజేశారు.ద

## ఘనంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

-ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన సర్పంచ్ వేమూరి సత్యనారాయణ



కోదాడ : జనవరి 16 (తెలంగాణ పత్రిక )

సంక్రాంతి పండుగ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మునగాల నరసింహాపురం గ్రామ ఎస్సీ కాలనీ నందు ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ డాక్టర్. వేమూరి సత్యనారాయణ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ ముగ్గుల పోటీల కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతల మహిళలకు బహుమతులు అందజేశారు. అలాగే ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళలకు బహుమతుల అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేవూరి కళ్యాణి, వీరబోయిన నరేష్, మరియు బహుమతులు దాతలు. రేవూరి కళ్యాణి బాబు, కిన్నెర యమున నాగరాజు, కిన్నెర రమాదేవి, వెంకటేష్, మరియు నిర్వాహకులు కిన్నెర మనోజ్, కిన్నెర హరీష్, కిన్నెర మహేష్, కిన్నెర శీను, మిర్యాల వెంకీ, కిన్నెర జనార్ధన్, గ్రామ పెద్దలు వీరబోయిన వీరస్వామి, వినోద్, నాగరాజు,లింగయ్య, రమేష్ తదితరులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి




కోదాడ : జనవరి 16 (తెలంగాణ పత్రిక )

ప్రతి ఒక్కరు సురక్షిత గమ్యం చేరడం లో భాగంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం కోదాడ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కోదాడ మున్సిపాలిటీ, ఎమ్మార్వో, ఆర్డీఓ కార్యాలయాలలో ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు ప్రయాణ సమయంలో సురక్షిత గమ్యం చేరడం పోలీస్ శాఖ లక్ష్యమని కోరారు. సురక్షిత గమ్యం చేరడం కోసం ముందస్తు జాగ్రత్తలు పాటించాలని రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సీటు బెల్టు ధరించాలని, మద్యం మత్తులో వాహనాలు నడపకూడదని తెలిపారు. పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని విజ్ఞప్తి చేశారు. ఆ జాగ్రత్త వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి వేడుకలు

సంగారెడ్డి జనవరి 15 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ఎగరవేసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలు, సంస్కృతిని గుర్తు చేసే పండుగలని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ చెరుకులోని తీయదనం, పాలలోని తెల్లదనం, గాలిపటం లోని రంగుల అందం, భాగ్యాలని ఇచ్చి భోగి, సర్వానిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ మీ జీవితంలో ఆనందం నింపాలని కోరుకుంటున్నాను అని సంగారెడ్డి ప్రజలకు అందరికీ పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులు స్నేహితులు, ప్రజలందరూ కలిసి ఆనందంగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాలు ఆనందంగా ఉండాలని కోరుకుంటూ ఉన్నామని గుర్తు చేశారు. ప్రతి వీధిలో ప్రతి పల్లెలో జరుపుకునే పండుగకు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్కరూ సంక్రాంతిని జరుపుకొని ఆనందంగా గడపాలని తెలియజేశారు. ఈ యొక్క సమావేశంలో సిడిసి చైర్మన్ బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, చింత సాయినాథ్, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు అందరూ కలిసి పతంగులను ఎగరవేయడం జరిగినది.

# బోధన్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో పోలీసులు అ లైవ్ అరైవ్ కార్యక్రమం నిర్వహించారు

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. జనవరి 16.




నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బోధన్ పట్టణ పోలీసులు బోధన్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి ప్రమదాల నివారణకు ప్రజల సహకరించాలని కోరారు రహదారి క్రమశిక్షణ ప్రాణరక్షణ అని వివరించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు మరియు బోధన్ ఏసిపి శ్రీనివాస్ టౌన్ సీఐ. వెంకటనారాయణ ఎస్సై మర్చందర్ రెడ్డి వీరందరూ ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేయడం జరిగింది ప్రమాదాలు నివారించడమే అందరి లక్ష్యమని టౌన్ సీఐ వెంకటనారాయణ అన్నారు వీరితోపాటు పోలీస్ శాఖ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఇంటి ముందు భోగి రోజున ముగ్గులు వేస్తే చాలా మంచిది




సంగారెడ్డి జనవరి 16 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ప్రతి ఇంటి ముందు ముగ్గులు వేయడం ఆనవాయితీ, సంక్రాంతి రోజు కాకుండా కనుమ రోజు వేసిన ముగ్గులు అన్ని విధాల మంచిది అని నమ్ముతారు. ఇంటి ఆడపడుచులు, మరియు ఇంటి పెద్దలు పిల్లలు అందరు కలిసి ముగ్గులు వేయడం భోగి రోజు పండుగలో ఒక నమ్మకం అని నమ్ముతుంటారు. పాత బాధలన్నీ పోయి కష్టాలన్నీ భోగి మంటల్లో కలిసిపోవాలని కొత్త ఆశలు కొత్త విజయాలు తీసుకురావాలని దేవుడు ఆశీస్సులతో ఆరోగ్యం, సంపద, కుటుంబాల ఐక్యత ఎల్లప్పుడూ మీ వెంటే ఉండాలని కోరుకుంటున్నారు. అని నమ్మకంతో హృదయపూర్వక భోగి పండుగ తెలుపుకుంటారు భోగి కాకుండా కనుమ రోజు వేసిన ముగ్గులే ఇంటికి మంచివని నమ్మకం. వీధి వాడలో సంక్రాంతి భోగిని ఆనందంగా జరుపుకున్న ప్రజలందరూ ఇంటిముందు ముగ్గులు వేయడం మంచిది అని నమ్ముతుంటారు. అందుకని సంక్రాంతి తర్వాత రోజు కనుమ రోజు వేయడం ఇంటికి ఆరోగ్యంగా మరియు సిరిసంపదలో ఉంటాయని నమ్మకంతో ఇంటిముందు ముగ్గులు వేస్తూ అవి కొన్ని రోజులపాటు ఉండేటట్లు చూసుకుంటారు. ఇలాంటి హరివిల్లులు ముగ్గులు వేయడం ఇంటికి మంచిదని నమ్మకంతో ప్రతి ఒక్క ఇంటి ముందు వాడవాడలా ఇంటి ముందు ముగ్గులు కనిపిస్తున్నాయి సంగారెడ్డి పట్టణంలో కూడా ప్రతి ఒక్క గల్లీలో ముగ్గుల ముత్యాలు ప్రతి ఒక్క ముగ్గుతో వాడవాడలు ఊగిపోతున్నాయి, కనుమ రోజు కాబట్టి ప్రతి ఒక్క ఇంటి ముందు ముగ్గ వేయడం ఆనవాయితీగా ఉంటుందని నమ్ముతున్నారు.

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

-నిబంధనలు అతిక్రమిస్తే ఫైన్‌తో పాటు లైసెన్స్ రద్దుకు చర్యలు
-ప్రతి ప్రాణం విలువైనది రోడ్డు భద్రతపై అవగాహన
-జిల్లా పోలీస్ కార్యాలయంలో No Helmet -- No Entry అమలు
-మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు






మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 16 జనవరి

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అన్నారు. ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు Arrive Alive రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు No Helmet--NoEntry కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చే సిబ్బంది, ప్రజలు హెల్మెట్ ధరించకుండా వస్తే కార్యాలయ ప్రాంగణంలోకి అనుమతి ఉండదని తెలిపారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌లకు ద్విచక్ర వాహనాలపై వచ్చే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆదేశించారు. ఈ నిబంధనను కఠినంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో వాహనం నడపడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలు ప్రాణాలకు ప్రమాదకరమని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటువంటి నిబంధనల ఉల్లంఘనపై ఎలాంటి ఊపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొదటి సారి పట్టుబడితే ఫైన్ విధిస్తామని, అదే తప్పిదాన్ని మరోసారి చేస్తే కేసును మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (MVI)కు రాసి డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో అనవసరంగా ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితిని నివారించాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, మన జీవితాన్ని రక్షించే ముఖ్యమైన భద్రతని ప్రజలు గుర్తించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించినప్పుడే Arrive Alive లక్ష్యం సాకారం అవుతుందని తెలిపారు. చివరగా జిల్లా ఎస్పీ సిబ్బందితో కలిసి నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనాల చట్టంలో పొందుపరచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నియమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించనని, ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి నా వంతు సహకారం అందిస్తానని దృఢసంకల్పంగా ప్రమాణం చేస్తున్నాను అని రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, ఏఆర్ డియస్పి రంగా నాయక్, సీఐ లు సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఎస్సై లు, పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణితో పతంగులు ఎగురవేస్తూ స్టెప్పులేస్తూ డాన్సులు

సంగారెడ్డి జనవరి 16తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....




సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తన సతీమణి ,టీజీ ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మల రెడ్డితో కలిసి పాటలకు స్టెప్పులు వేసి అందరిలో ఉత్సవాన్ని నింపారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా రామ్ మందిర్ వద్ద తన నివాసంపై ఆత్మీయ మిత్రులతో కలిసి గాలిపటాలను ఎగురవేశారు. అనంతరం తన చిన్ననాటి మిత్రులతో కలిసి గాలిపటాలు ఎగురవేస్తూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం తన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ,సంగారెడ్డి నియోజకవర్గం ప్రజలకు, సంక్రాంతి శుభాకాంక్షలు మరియు కనుమ యొక్క శుభాకాంక్షలు తెలపడం జరిగినది. ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్కరూ సంక్రాంతి మకర సంక్రాంతి వేడుకల్లో భాగంగా కలిసి కుటుంబాలు అందరూ ఒకటిగా ఉంటూ ఆనందంగా గడపాలని తెలిపారు. ప్రతి వారిలో ఒక ఉత్సవాన్ని నింపుతూ స్టెప్పులు వేసి డ్యాన్స్ చేయడంతో అందరూ ఆశ్చర్యపోయారు. అందుకే సంగారెడ్డి ప్రజలందరూ జగ్గారెడ్డి అంటేనే మాస్ అని అంటారు, అలాగే తన చిన్ననాటి మిత్రులతో కలిసి డాన్సులు కూడా చేయడం జరిగినది. సంక్రాంతి అంటే అందరూ ఉత్సవంగా ఉండి జరుపుకునే పండుగకు అందరిపై నమ్మకాకు ఆత్మీయులతో కలిసి ఉండాలని కోరుతున్నారు ప్రజలందరికి కూడా మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మైనార్టీ గురుకులాల్లో ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 16



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ గురుకులాల అడ్మిషన్లు 2026--27 విద్యా సంవత్సరానికి గాను ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడిఓసి క్యాంప్ ఆఫీస్‌లో శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు తమ పిల్లలను మైనార్టీ గురుకుల పాఠశాల ఐదవ తరగతి కళాశాల ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేర్పించాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెంలో బాలికలకు, బాలురకు, బూర్గంపాడు బాలికలకు, భద్రాచలం బాలురకు, అశ్వారావుపేట బాలికలకు, ఇల్లందు బాలికలకు విడివిడిగా ఐదవ తరగతి ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ముస్లిం మైనారిటీ పిల్లలను తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ గురుకులాల్లో చేర్పించాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మైనారిటీల విద్యావకాశాల కోసం ఏర్పాటు చేసిన గురుకులాల విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడ్మిషన్లు ఆన్‌లైన్ ప్రారంభం కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అభివృద్ధి అధికారి కే. సంజీవరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్.ఎల్.సి ఎం.జే. అరుణ కుమారి, ఉమ్మడి ఖమ్మం జిల్లా విజిలెన్స్ అధికారులు కే. సీతారాములు, ఎం.ఏ. రవూఫ్, జిల్లాలోని మైనారిటీ గురుకులాల పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మైనారిటీ గురుకులాల నాణ్యమైన ఉచిత విద్యావకాశాలపై అవగాహన కల్పించుటకు సీతారాములు అడ్మిషన్ల ప్రచార సాధనంగా రచించిన ఆడియో, వీడియో పాటలను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కే. సంజీవరావు కార్యాలయంలో ప్రారంభించబడును

# జమ్మికుంట ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలకు బెంచీల విరాళం




-ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విరాళం.

హుజురాబాద్ జనవరి 16 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణంలో ప్రజలకు మరింత సౌకర్యం కల్పించే దిశగా ఆలయ ఫౌండేషన్ మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శుక్రవారం జమ్మికుంట ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాలలో బెంచీలను అందజేశారు. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి సూచనల మేరకు, కోఆర్డినేటర్ గుణసాగర్ ఆధ్వర్యంలో ఈ బెంచీలను విరాళంగా అందజేశారు. కార్యాలయాలకు వచ్చే రైతులు, ప్రజలు కూర్చునేందుకు వీలుగా ఈ ఏర్పాట్లు చేయడం అభినందనీయమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే ఏ కార్యక్రమమైనా భవిష్యత్తులో కూడా ఆలయ ఫౌండేషన్ ద్వారా చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకట్ రెడ్డి, ఎంపీడీవో పద్మావతి, సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, సలీం, భాస్కర్, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఊరుకొండ పేట శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

**-తేదీ 17 జనవరి శనివారం నుండి జనవరి 24 శనివారం వరకు బ్రహ్మోత్సవాలు**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) జనవరి 16**

నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేటలోని అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయం ఉత్సవాలకు ముస్తాబైంది. ఈ నెల 17 నుంచి 24 వరకు బ్రహోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. 17వ తేదీన శకటోత్సవం అనగా బండి త్రిపుట మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమవుతుందని 19 తేదీన సోమవారం రాత్రి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహక అధికారి తెలిపారు. ఊరుకొండపేట ఆంజనేయ స్వామి ఆలయం కల్వకుర్తి నుంచి 12 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ఆలయానికి మహోత్తరమైన చరిత్ర ఉందని చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఆలయానికి రెండు వైపులా ఎత్తైన కొండలు ఉండటం వలన “ఊరుకొండ” అని పేరు వచ్చినట్లు గ్రామస్తులు చెబుతారు. ఊరుకొండపేట గతంలో సిరి సంపదలతో తులతూగుతూ గొప్ప వ్యాపార కేంద్రంగా విరసిల్లిన ప్రాంతంగా ప్రజలు చెప్పుకుంటారు. ఊరుకొండపేటలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయము అతి పురాతనమైంది, రోగాల నుండి ఉపషమనం కలిగించు దేవాలయంగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయమునకు రెండు వైపులా రెండు ఎత్తైన కొండలు ఉండుటచే వాటికి ఊరుకొండలు (పెద్దకొండలు) అని పిలిచెవారు. ఆ కొండల మధ్యలో



వెలసిన గ్రామమే ఊరుకొండపేట.నిజం పాలనలో శిల్పులు తమ గ్రామాల్లో దేవాలయాలు నిర్మించుకోవడానికి విగ్రహాల కోసం కొండల వెంబడి వెతుకుసమయంలో ఊరుకొండపేట కొండపై లభించిన పెద్ద శిలపై ఆంజనేయస్వామి విగ్రహాన్ని మలిచారు. ఆ శిల్పాన్ని గట్టుఇప్పలపల్లికి తరిలించే సమయంలో ఊరుకొండపేట వద్ద విగ్రహం తీసుకొనివెళ్తున్న బండి కదలడానికి మొడికేసి ముందుకు సాగలేదు. వారు ఆ రాత్రికి అక్కడే విశ్రమించారు. శిల్పి భోజరాయలకు స్వామి కలలో కనిపించి విగ్రహాన్ని అక్కడే ప్రతిష్ఠించాలని ఆదేశించినట్లు, స్వామి ఆజ్ఞానుసారం అక్కడే విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు కథ ప్రచారంలో ఉంది

కొండపై కోనేరు : అభయాంజనేయ స్వామి ఆలయానికి తూర్పు దిశలో కొండపై కోనేరు ఉంది. ఆ కోనేటిలో స్నానం చేసి స్వామి చుట్టూ 21 రోజుల



ప్రదక్షిణ చేస్తే ఎలాంటి ఆపదలో ఉన్నవారికైనా క్షేమం కలుగుతుందని భక్తుల నమ్మకం. శివుని విగ్రహం : శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో 24 అడుగుల ఎత్తుగల శివుని విగ్రహం ఉంది. అభయాంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తులు శివుని విగ్రహాన్ని కూడా దర్శిస్తారు.ప్రతి సంవత్సరము పుష్య బహుళ ద్వాదశికి అనగా ఇంగ్లీషు క్యాలెండర్ ప్రకారం జనవరి లేదా ఫిబ్రవరి మాసాలలో శ్రీ ఆంజనేయస్వామి వారి బ్రహ్మోత్సవాలు 8 రోజుల పాటు ఘనంగా జరుగుతాయి. ఈ బ్రహ్మోత్సవాలకి చుట్టూ ప్రక్కల గ్రామలనుండే కాకుండా జిల్లా నలుమూలలనుండి అలాగే నాగర్‌కర్నూల్ జిల్లా, మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాన్ని దర్శించుకుంటారు.

# సంక్రాంతి పండుగ వేళ ప్రజాసేవలో సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి





**-కల్లూరి శ్వేత- సంతోష్ రెడ్డి ల సహకారంతో పేదవిద్యార్థులకు రూ.1లక్ష 4వేలు ఆర్థిక సహాయం**

**-అంగన్వాడి కేంద్రంలో బీరువా కొనుగోలుకు రూ.6 వేలు గ్రామ పురోహితునికి రూ.10వేలు, అందించిన గ్రామ సర్పంచ్**

**మాడ్గులపల్లి/నల్గొండ/జనవరి16:(సామాజిక తెలంగాణ):-**

పాడి పంటలు సమృద్ధిగాఉండి ప్రజలందరూ సుఖసంతోషాతో జరుపుకునే సంక్రాంతి పండుగ పూట మిర్యాలగూడ నియోజవర్గం మాడ్గులపల్లి మండలం, ఇస్కబావిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆలయపురోహితునికి కి రూ 10వేలు నగదు అందజేశారు. గ్రామంలో చదువుతున్న విద్యార్థులకు విద్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గ్రామం లోని పేద విద్యార్థుల విద్యను ప్రోత్సహించేందుకు గాను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కల్లూరి గోపమ్మ - బాబురెడ్డి దంపతుల ప్రథమ కుమారుడు కల్లూరి శ్వేత- సంతోష్ రెడ్డి దంపతులు అందించిన ఆర్థిక సహాయంతో గ్రామంలోని 13మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.8 వేల చొప్పున 1లక్ష 4వేలుచొప్పున నగదు తో పాటు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బీరువా కొనుగోలుకు రూ.6వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి మాట్లాడు తూ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పాఠశాలలో విద్యానిభ్యసించే పేద విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కల్లూరి శ్వేత - సంతోష్ రెడ్డి దంపతులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలు రాజకీయాలకు పార్టీలకు అతీతంగా ఆలోచించి గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఆమె కోరారు. గ్రామంలో బడి తోపాటు గుడి అభివృద్ధికి రామాలయంలో నిత్యం పూజలు చేసేందుకు గాను తన వంతుగా పురోహితునికి రూ.10వేలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపుర ప్రముఖులు కల్లూరి గోపమ్మ బాబురెడ్డి, మంచికంటి నాగిరెడ్డి, మంచికంటి పద్మారెడ్డి, కల్లూరి సునీత- శ్రీనివాస్ రెడ్డి, పుట్ట రాజయ్య, పుట్ట సురేష్, నల్లగంతుల రవి, రాచూరి సైదులు, గడ్డం శ్రవణ్, అంగన్వాడి టీచర్ పుల్లెంల అనిత, తోపాటు గ్రామస్తులు అంగన్వాడి చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కలివేముల గ్రామంలో ఘనంగా భూ లక్ష్మమ్మబివెంకట లక్ష్మమ్మ జాతర

**సంగారెడ్డి జనవరి 16 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి**

శుక్రవారం కంది మండలం కలివేముల గ్రామంలో భూ లక్ష్మమ్మ, వెంకటా లక్ష్మమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఈ జాతరకు హాజరైనారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సాల్వతో సన్మానించారు. ఘనంగా జరుపుకున్నటువంటి భూ లక్ష్మమ్మ వెంకట లక్ష్మమ్మ జాతరను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ అమ్మవార్లకు మొక్కులు అందరూ చెల్లించుకుని అమ్మవారిని ఎల్లవేళలా కొలుచుకుంటే మనకు మంచి



జరుగుతుందని తెలిపారు, ఊరందరూ కలిసి చేసుకుంటున్నటువంటి కలివేముల గ్రామంలో భూ లక్ష్మమ్మ వెంకట లక్ష్మమ్మ జాతరను ఘనంగా నిర్వహించడం చాలా సంతోషకరమని అందులోని భాగంగా నేను కూడా నీకు సహకరిస్తానని ఆయన



తెలిపారు ఇలాంటి అప్పుడు మంచి పనులకు చేసుకుంటే అన్ని ఊర్లకు సహాయకారిగా నిలుస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు కొండల్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు అందరూ పాల్గొని ఘనంగా నిర్వహించడం జరిగినది.

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా సంక్రాంతి వేడుకలు

**-రంగురంగుల ముగ్గులతో కలకలలాడిన వాడలు**

**-గాలిపటాలు ఎగురవేస్తూ సందడి చేసిన యువకులు**

**-ప్రత్యేక అలంకరణలో ఏడుపాయల వన దుర్గమ్మ దర్శనం**

**పాపన్నపేట, ప్రతినిధి జనవరి 16:(తెలంగాణ పత్రిక)**

మండల వ్యాప్తంగా సంక్రాంతి, కనుమ పండుగలను గురు శుక్రవారాల్లో ఘనంగా నిర్వహించారు. మహిళలు, ఇళ్ళ ముంగిట ముగ్గులు వేసి రంగులు దిద్ది బొబ్బెమ్మలు పెట్టి అందంగా తీర్చిదిద్దారు. యువకులు గాలిపటాలు ఎగురవేస్తూ డీజే పాటలతో సందడి చేశారు. పోటీ పడుతూ గాలిపటాలు ఎగురవేస్తూ సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. పిండి వంటలను ఆస్వాదిస్తూ



ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకున్నారు.

**-ప్రత్యేక అలంకరణలో ఏడుపాయల వన దుర్గమ్మ దర్శనం..**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గమ్మను ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. భోగి మంటలు హరిదాసు, గంగిరెద్దు, గాలిపటాలు, నవధాన్యాలు తదితరాలతో ఆలయ అర్చకులు పార్థీవశర్మ అందంగా అలంకరించారు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించిన అనంతరం వన దుర్గమ్మను అందంగా తీర్చిదిద్ది భక్తులకు దర్శనం కల్పించారు.



# క్రీడలతో యువతకు శారీరక, మానసిక పరిపక్వత

**- ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు**



**ఆత్మకూరు : జనవరి 16, (తెలంగాణ పత్రిక):**

క్రీడలు యువతకు శారీరకంగా దృఢంగా, మానసికంగా ఉల్లాసంగా పెంపొందించుకోవడం కోసం ఎంతగానో ఉపయోగ పడతాయని ఆత్మకూరు గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామ స్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పండుగల సమయంలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి, ఆరోగ్యకర జీవన విధానానికి ప్రోత్సహించవచ్చని తెలిపారు. గ్రామ స్థాయిలో కబడ్డీ, వాలీబాల్ వంటి పోటీలు యువతలో ఐక్యత, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రోత్సాహం, సహకారంతోనే ఈ క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించగలిగామని సర్పంచ్ వివరించారు. భవిష్యత్తులోనూ గ్రామ యువతకు క్రీడా అవకాశాలు మరింత పెంచుతూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన కుక్కల రమేష్, రజినీకాంత్ బృందాలను ప్రత్యేకంగా అభినందించారు. విజేతలకు బహుమతులు అందజేసి, ఓడిన బృందాలు నిరుత్సాహపడకుండా మరింత కృషి చేసి భవిష్యత్తులో విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బయ్యా కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శ్యామ్, కాంగ్రెస్ నాయకులు సుగ్రీవ్, యూత్ నాయకులు వీరేందర్, నవీన్, రోహిత్, మణికంఠ, రజినీకాంత్, కక్కు శ్రీకాంత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఘనంగా 25,న తొగర్రాయి సమ్మక్క సారక్క జాతర మహోత్సవం

**-అమ్మవార్ల దేవాలయం పూజారి గవిని సైదమ్మ**

**కోదాడ : జనపతి 16 (తెలంగాణ పత్రిక)**



కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో స్వయంగా వెలిసిన కోయ దేవతలు శ్రీ అమ్మవారు సమ్మక్క సారక్క జాతర మహోత్సవమును పూజారి గవిని సైదమ్మ ఆధ్వర్యంలో ఈనెల 25,న ఘనంగా జాతర మహోత్సవం. ఈ సందర్భంగా గవిని సైదమ్మ మాట్లాడుతూ సమ్మక్క సారక్క అమ్మవారు భక్తుల కోరికలు తీరుస్తూ కొంగుబంగారంగా కొలువై స్వయంగా వెలసిన కోయదేవతలు సమ్మక్క సారక్కల దేవాలయానికి భక్తులు వచ్చి తమ కోరికలు కోరుకొని భక్తితో ముడుపులు కట్టిన వారికి కోరికలు తీరుతాయని. సంతానం లేని వారికి సంతానం ఇచ్చే కొంగు బంగారంగా కోయ దేవతలు సమ్మక్క సారక్క లు అన్నారు. అమ్మవారి వద్దకు తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో భక్తులు తమ కోరికలు చెప్పుకుని ముడుపులు చెల్లిస్తారు. వివిధ గ్రామాల నుండి భక్తులు ఎక్కువగా శుక్ర శని వారాలలో అందరి కోరికలు తెచ్చి తల్లి కల్పవల్లి అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుందని తెలిపారు.

# సంక్రాంతి సంబరాలు కబడ్డీ టోర్నమెంట్

**భిక్కనూరు జనవరి 16 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**



భిక్కనూరు పట్టణ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు కబడ్డీ టోర్నమెంట్ 2026 ను రేసింగ్ స్టార్స్ ఆర్గనైజేషన్ శ్రీరామ్ నగర్ కాలనీ భిక్కనూర్ వారి ఆధ్వర్యంలో ప్రతిఏటా సంక్రాంతి పండుగ రోజు నిర్వహించే ఆటల పోటీలలో భాగంగా ఈ సంవత్సరం కబడ్డీ టోర్నమెంట్స్ నిర్వహించారు, రైసింగ్ స్టార్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మానకొండ శ్రీకాంత్ , ఉపాధ్యక్షులు తోడెంగల హరీష్ మరియు సభ్యులు పాల్గొని,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ తునికి వేణు హాజరై యువత ఉద్దేశించి మాట్లాడుతూ యువతకు క్రీడల పట్ల ప్రోత్సాహం కల్పిస్తూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నటువంటి ఆటల పోటీలలో భాగంగా కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ ను అభినందిస్తు,క్రీడలు శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ధైర్యంగా ఉండటానికి ఎంతో దోహదపడతాయని యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు, ఈ కబడ్డీ టోర్నమెంట్ లో భిక్కనూరు గ్రామానికి చెందిన మల్లన్న టెంపుల్ టీం విజేతగా నిలవడంతో,అదేవిధంగా జెండాగల్లికి చెందిన ఈగల్ టీం రెండో విజేతగా నిలవడం జరిగింది,ఈ క్రమంలో న్యాయవాది లింగాల రాజబాబు గౌడ్, నాయకులు శ్రీరామ్ వెంకటేష్,ఉప్పరి రమేష్,సర్గు సందీప్,హౌజి కరణ్, రైసింగ్ స్టార్ సభ్యులు బత్తుల గంగారం,బత్తుల సునీల్, బండి స్వామి,పిట్ల నవీన్,అరిగే నర్సింలు గ్రామంలోని యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారులను గుర్తించాలి

-కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) జనవరి 16

కడ్తాల్ మండల కేంద్రంలోని సలార్ పూర్ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు.క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం చేసుకొని టాస్ వేసి వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించడం జరిగింది. క్రీడాకారుల కోరిక మేరకు వాలీబాల్ ఆడి యువతలో నూతన ఉత్సాహన్ని నింపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ వాలీబాల్ ఏ క్రీడ అయినా యువతను అన్ని రంగాల్లో ప్రోత్సహించడానికి సహకరించడానికి తను అన్నివేళలా ఉంటానని గ్రామీణ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని క్రీడాకారులు గ్రామాల నుండి తమ ప్రతిభను చాటి అంతర్జాతీయ పోటీల్లో రాణించాలని విద్యతో పాటు క్రీడలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని గ్రామీణ ప్రాంతంలో యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలుగులోకి తీస్తాయని గ్రామీణ ప్రాంతంలో జరిగే వాలీబాల్ టోర్నమెంట్ ప్రధాన పాత్ర పోషిస్తాయని భవిష్యత్తులో కూడా ఇలాంటి వాలీబాల్ క్రికెట్ టోర్నమెంట్లు మరిన్ని నిర్వహించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రియా రమేష్,మాజీ ఎంపీపీ సువాలి పంతు నాయక్,ఉప సర్పంచ్ మహేశ్వరి కుమార్ యాదవ్, వార్డు సభ్యులు మల్లేష్ ,జైపాల్, రమేష్ ,రాములు ,నాయకులు బాబా అనిల్ ,అంజద్ ,అనిల్ ,రవి, రాజేందర్ ,సిలారి ,శ్రీధర్ ,నరేష్ క్రీడాకారులు నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహ పరామర్శ

జహీరాబాద్ ప్రతినిధి జనవరి 16(తెలంగాణ పత్రిక)



సంగారెడ్డి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి తండ్రి నారాయణ్ రెడ్డి హైదరాబాద్ లోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకొని స్వయంగా వెళ్లి పరామర్శించారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్స్ ను వారి కుమారుడు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉజ్వల్ రెడ్డి కి అడిగి తెలుసుకున్నారు నారాయణ రెడ్డి త్వరగా కోలుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారుద

## జహీరాబాద్ డిఎస్పి ఆధ్వర్యంలో అరైవ్ అండ్ అలైవ్

జహీరాబాద్ ప్రతినిధి జనవరి 16(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలోమున్సిపల్ తహశీల్దార్ కార్యాలయాల్లో అరైవ్ అండ్ అలైవ్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా డీఎస్పీ మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్టు హెల్మెట్ ధరించాలని సూచించారు మద్యం తాగి వాహనాలు నడపడంతో జరిగే అనర్థాలను వివరించారు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు ఎంఆర్వో సీఐ తదితరులు పాల్గొన్నారు

## అష్ట లో ఉచిత కంటి వైద్య శిబిరం




ముధోల్:జనవరి16(తెలంగాణ పత్రిక)

మండలంలోని అష్ట గ్రామంలో భోస్లే గోపాల్ రావు కంటి ఆసుపత్రి (ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రావుల లావణ్య - శ్రీనివాస్ మాట్లాడుతూ.... అంధత్వ నిర్మూలలో భాగంగా ఉచిత కంటి పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ముధోల్ ఎల్.వి ప్రసాద్ ఆసుపత్రి వైద్యులు గ్రామానికి వచ్చి కంటి పరీక్షలను నిర్వహించడం అభినందనీయమన్నారు.గ్రామంలోని ఇంటింటా సర్వే నిర్వహించి కంటి సమస్యలతో బాధపడుతున్న రోగులను వైద్యులు గుర్తించి అవసరమైన వారికి ఆపరేషన్ల నిమిత్తం వైద్య కేంద్రానికి తరలిస్తున్న వైద్యులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఉచిత కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పం చ్ సావిత్రి కోటయ్య , నాయకులు అనిల్,చిన్న ముత్యం, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సూదిని జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివి

-జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్, మార్చాల గ్రామ పార్టీ అధ్యక్షులు యద్మ శేషి రెడ్డి.

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) జనవరి 16



మాజీ కేంద్రమంత్రి, అత్యుత్తమ పార్లమెంటేరియన్ అవార్డ్ గ్రహీత ఎస్.జైపాల్ రెడ్డి ఒక ఆదర్శ రాజకీయ నాయకుడని గ్రామ పార్టీ అధ్యక్షులు యద్మ శేషి రెడ్డి అన్నారు. జైపాల్ రెడ్డి 84వ జయంతి సందర్భంగా శుక్రవారం రోజున మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వృద్దులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రిగా దేశానికి గొప్ప సేవ చేసిన మహా నాయకుడు జైపాల్ రెడ్డి అని కొనియాడారు. ఆయన లోక్ సభలో ఉన్నప్పుడు ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు వచ్చిందని తెలిపారు. మా ప్రాంతా అభివృద్ధికి కూడా ఎంతో దోహదపడ్డ వ్యక్తి జైపాల్ రెడ్డి అని.. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు.విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జైపాల్ రెడ్డి అని.. ఆయన స్మృతులు ఎప్పుడూ మా మధ్య ఉంటాయని పేర్కొన్నారు.మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి ఒక సెక్యులర్ లీడర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. సెంట్రల్ క్యాబినెట్ మంత్రిగా క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. కుల, మత, ప్రాంత బేధం చూడకుండా ప్రజా సేవ చేసిన గొప్ప నాయకుడు జైపాల్ రెడ్డి అని కీర్తించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు యద్మ శేషి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ నిజాముద్దీన్,తలసాని లక్ష్మారెడ్డి,తలసాని శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అధిరాల యాదయ్య, అనురాధ జంగయ్య గౌడ్, అక్షయ విశ్వేశ్వర్, మార్చాల శ్రీశైలం, జీడిగ అంజిరెడ్డి, తలసాని జితేందర్ రెడ్డి,పురం శ్రీనివాస్ రెడ్డి,దున్న రామానుజన్,మేకల కుర్మయ్య, గుత్తి పరమేశ్వర్, సోషల్ మీడియా ఇన్చార్జి మేకల స్వామి,మోటపురం సందీప్, ఓర్స శశిధర్,బర్రె కృష్ణయ్య, అన్వర్, బోయిని మల్లేష్, ఇడామోని తిరుపతయ్య, మధు కల్యాణ్, ఆవ బీరయ్య, వెంకయ్య, శ్రీనివాసులు,పర్వతాలు,రాజు,రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,పాల్గొన్నారు .

# జమ్మికుంట లో బిజెపి నేతల సంబరాలు





-మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపును హర్షిస్తూ సంబరాలు.

హుజురాబాద్ జనవరి 16 (తెలంగాణ పత్రిక)

మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికలలో మొత్తం 227 మున్సిపాలిటీలకు గాను 150 పైగా మున్సిపాలిటీలను బిజెపి పార్టీ కైవసం చేసుకుందని, బిజెపి పార్టీ అత్యధిక సంఖ్యలో మున్సిపాలిటీల గెలుపును హర్షిస్తూ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, స్వీట్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో దేశంలో ఏ ఎన్నిక జరిగిన ప్రజలు బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని, నేడు మహారాష్ట్ర లో వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు దీనికి నిదర్శనం అని, 227 మున్సిపాలిటీల్లో దాదాపు 150 పైగా మున్సిపల్ చైర్మన్ లను గెలుచుకుందని, తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్, రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన పై ప్రజలు విరక్తి చెందారని, ఎన్నికల హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం లేదని, నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు ఇవ్వకుండా, రైతులకు రైతు బంధు నిధులు ఇప్పటి వరకు వేయలేదని, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు రెండు మోసం చేశాయని, వీటికి బుద్ధి చెప్పడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభివృద్ధిని చూసి, కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయని, అవినీతి రహిత పాలన బిజెపి పార్టీకి మాత్రమే సాధ్యం కాబట్టి జమ్మికుంట మున్సిపాలిటీ ప్రజలు బిజెపి పార్టీని ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, రాజేష్ ఠాకుర్, బచ్చు శివన్న, పల్లెపు రవి, ఇటుకాల స్వరూప, నిరూపరాణి, బూరుగుపల్లి రాము, యాంసాని సమ్మయ్య, ఈశ్వర్, పత్తి జనార్ధన్ రెడ్డి, ఆకుల పోచయ్య, తిరుపతి, పొనగంటి రవి, గుర్రం పరుశురాం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లింగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, సంక్రాంతి వేడుకలు

అనంతగిరి : జనవరి 16 (తెలంగాణ పత్రిక )



అనంతగిరి మండలం మొగలాయికోట గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి భోగి ఏర్పాటు చేసి సంబరాలు జరిపారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ లింగా రామతారక సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి.ఇట్టి ముగ్గుల పోటీలు లింగ కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ మాజీ సర్పంచ్ లింగ రాఘవరెడ్డి రాజేశ్వర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని చక్కటి ముగ్గులు వేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.జాస్తి సుబ్బారావు హాజరు కాగా ఆయన చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు విలువైన బహుమతులు అందజేశారు.రంగు వల్లుల పోటీల్లో మొదటి బహుమతి మినీ గ్రైండర్, 2వ బహుమతి మిక్సీ,3వ బహుమతి ప్రెషర్ కుక్కర్ ను గెలుపొందారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ జ్ఞాపికలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డా.సుబ్బారావు మాట్లాడుతూ లింగా కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ లింగా రాఘవరెడ్డి రాజేశ్వరరెడ్డి ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం అభినందనీయమని అన్నారు.ముగ్గులు వేసిన మహిళలకు,గ్రామ ప్రజలకు భోగి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.మహిళలు వేసిన ముగ్గులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయన్నారు.అందరూ కలిసి ఒకే చోట ముగ్గులు వేయడం వల్ల మానవ సంబంధాల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు.ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల మన దేశ నాగారికత సంస్కృతిని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో లక్కవరం లో ముగ్గుల పోటీలు

అనంతగిరి : జనవరి 16 (తెలంగాణ పత్రిక )



సంక్రాంత్రి ఉత్సవాలు పురస్కరించుకొని అనంతగిరి మండల పరిధిలోని లక్కవరం గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా సాగాయి.ఈ కార్యక్రమానికి శాంతినగర్ మాజీ సర్పంచ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముగ్గుల పోటీలతో లక్కవరం గ్రామం రంగుల మయంగా మారింది.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా మొత్తం 70 మంది తమ ప్రతిభను ప్రదర్శించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేసిన రంగవల్లుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సామాజిక అంశాలతో కూడిన ముగ్గులు ఎక్కువగా ఉండటంతో విజేతల ఎంపిక కమిటీకి కష్టతరంగా మారిందని నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో ప్రథమ బహుమతి 5వేలు, ద్వితీయ బహుమతి 4వేలు, తృతీయ బహుమతి 3వేలు సాధించారు. విజేతలకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సంక్రాంతి తెలుగు ప్రజలకు అత్యంత ప్రాముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. ధనుర్మాసంలో ప్రజలు ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకుంటారని, మహిళలు పిండి వంటలు చేస్తూ, పురుషులు మరియు పిల్లలు పతంగులు ఎగురవేస్తూ సంబరాలు చేసుకుంటారని తెలిపారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంతో పాటు మహిళల్లో పోటీ తత్వాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. అదేవిధంగా గ్రామస్థాయి కబడ్డీ పోటీల్లో కర్నాటి బ్రదర్స్ బహుమతి దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్నాటి లచ్చిరెడ్డి, నాయకులు ఉప్పున్నూర్ వెంకట్ రెడ్డి, గాయం నరేందర్ రెడ్డి ప్రియాలక్ష్మి, కర్నాటి రాజ్ మోహన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, టీ.రామరావు, సాలే బాబు, కొండలు, సతీష్ బాబు, మంద గణేష్, ఉపేందర్, కృష్ణవేణి, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు







- -తుది దశలో మేడారంలో గద్దెల పునర్నిర్మాణ పనులు
- -భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా అభివృద్ధి
- -అన్ని వర్గాల సంక్షేమానికి నిధులు
- -మహిళా సంఘాలకు భవనాలు నిర్మిస్తాము
- -పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- -రూ. కోటి నిధులతో తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ తో కలిసి శంకుస్థాపన

**వేములవాడ, జనవరి,16, తెలంగాణ పత్రిక.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ వద్ద జంక్షన్ అభివృద్ధి పనులను రూ. కోటితో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి భక్తుల విశ్వాసాలు, నమ్మకాలకు అనుగుణంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణకు రెండు బడ్జెట్ లలో కలిపి రూ. 150 కోట్ల నిధులు మంజూరు చేశారని, సీఎం, ఇతర మంత్రులు హాజరై ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వివిధ శాఖల నుంచి నిధులు తీసుకువచ్చి వసతులు కల్పిస్తున్నారని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన కృషి, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, ఆసక్తితో రాజన్న ఆలయ విస్తరణకు నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేదల దేవుడిగా పేరుగాంచిన రాజన్న ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. అలాగే సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులకు రూ. 200 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసారని వెల్లడించారు. వందల ఏండ్లపాటు చరిత్రలో నిలిచేలా..చరిత్ర తెలిసేలా నిర్మాణాలు పూర్తి అవుతున్నాయని వివరించారు. మేడారం జాతరకు ముందు రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని గుర్తు చేసారు. మేడారం జాతరకు ఇక్కడి భక్తులు రావాలని కోరారు. ఇటు రాజన్న ఆలయ విస్తరణ పనులు, మేడారం గద్దెల పునర్నిర్మాణ పనులు జరుగుతుండడంతో సీఎం రేవంత్ రెడ్డి సంతోషంగా ఉన్నారని వివరించారు. రాజన్న ఆలయ విస్తరణ పనులు పూర్తి అయిన తరువాత వస్తానని తెలిపారు. జిల్లా కేంద్రంలో రూ. 5 కోట్ల నిధులతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మిస్తున్నామని, మండలాల్లో సైతం భవనాలు నిర్మించుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. 60 ఏండ్ల వయసు వారు కూడా మహిళా సంఘాలలో చేరవచ్చని వివరించారు. అర్హులైన మహిలందరూ మహిళా సంఘాల్లో చేరాలని, వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ లు, సోలార్ యూనిట్లు, స్వయం ఉపాధి యూనిట్ లు, స్కూల్ యూని ఫారం కుటించే బాద్యత కూడా అప్పగించామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి ఆర్డర్ లు సిరిసిల్లకే కేటాయించామని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాద్యులు మిగతా చీరలు త్వరగా ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో పంపిణి చేయాల్సి ఉందని తెలిపారు. మహిళా సంఘాల్లోని సభ్యులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటే రుణ సహాయం కూడా అందిస్తున్నామని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటి ఈశ్వరులుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఒకే సంస్కృతి ఉందని, ఈ ప్రాంత అభివృద్ధికి అందరం కలిసి సిఎంను కలుస్తామని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రెండు లక్షల రుణ మాఫీ ఇలా ఎన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసున్నదని తెలిపారు. విప్ అడిగిన పనులకు మంత్రి సానుకూలగా స్పందించారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తాం వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా మల్లారం జంక్షన్ నుంచి బతుకమ్మ తెప్ప, బ్రిడ్జి మీదుగా జగిత్యాల బస్ స్టాండ్ (సాయి రక్ష) వరకు మొత్తం 3. 6 కిలోమీటర్ల పరిధిలో 146 విద్యుత్ స్థంబాలతో సుందరీకరణ పనులకు సుమారు 2 కోట్ల 65 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జంక్షన్ల అభివృద్ధి కోసం తిప్పాపూర్ జంక్షన్ వద్ద కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు విడుదలవుతున్నాయన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా టూరిజం శాఖ ద్వారా వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. వేములవాడలో దసరా పండుగ సందర్భంగా మహాలక్ష్మి వీధిలో జమ్మి చెట్టు వరకు నడకకు ఇబ్బందులు లేకుండా 35 లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్లు వివరించారు. కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం రూ. 1.30 కోట్లు, బీసీ భవన్ రూ. – 1.30 కోట్లు, ఎస్టీ భవన్ రూ.– 1.30 కోట్లు, క్రిస్టియన్ భవన్ రూ. – 1.30 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే వేములవాడ పట్టణంలో ముస్లింలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న షాదీ ఖానా అసంపూర్తి భవన నిర్మాణానికి 80 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించామని వెల్లడించారు. మురుగు నీరు గుడి చెరువులో, మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నా యన్నారు. గంగమ్మ తల్లి దేవాలయానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గంగపుత్రులకు ఇచ్చిన హామీ మేరకు 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. వేములవాడ పరిధిలోని నాంపల్లి గుట్ట నుండి సంకేపల్లి వరకు పాత రోడ్డు ఉందని దానిని అభివృద్ధి చేయాలని, కోనాయపల్లి కాషాయపల్లి మధ్యలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని, బాలానగర్ షత్రాజ్ పల్లి మధ్యలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, రుద్రంగి భీమారం మండలాల్లో ఎంపీడీవో కార్యాలయం నిర్మాణం చేపట్టాలని మంత్రిని ప్రభుత్వ విప్ కోరారు.

**ఆలయ విస్తరణ పనుల్లో పాలుపంచుకోవడం అదృష్టం**

వీటీఏడీఏ వైస్ చైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గా శ్రీ రాజ రాజేశ్వర ఆలయ అభివృద్ధి పనుల్లో బాగస్వామి కావడం అదృష్టమని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తిప్పాపూర్ జంక్షన్ వద్ద శివుడి థీమ్ తో అభివృద్ధి చేస్తామని వివరించారు. వీటీఏడీఏ ఆద్వర్యంలో రాజరాజేశ్వరస్వామి ఆలయంతో పాటుగా బద్ది పోచమ్మ ఆలయం, గుడి చెరువు సుందరికరణ, వేములవాడ మున్సిపల్ రోడ్ల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి పనులు చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

# అనాధ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన సర్పంచ్

**కామారెడ్డి ,జనవరి 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని అనాథ వృద్ధులకు మరియు ఒంటరి మహిళలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం లైఫ్ ఎన్జీవో సంస్థ ప్రతినిధి దేవరగట్టు బాల ప్రసాద్ ఆధ్వర్యంలో దోమకొండ గ్రామ సర్పంచ్ ఐరన్ నరసయ్య చేతులమీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దోమకొండ ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ వార్డు సభ్యులు నాగారపు కమల ఎల్లయ్య కూర లతా సంతోష్ మరియు మిత్రులు కర్రోల శ్యాంసుందర్ గౌడ్ చింతకింది స్వామి గౌడ్ పారిపెల్లి సురేష్ గాజులపల్లి గోపాల్ రెడ్డి సామల రాజేంద్రప్రసాద్ కానుగంటి శంకర్ పందిరి మహేష్ గర్దాస్ బల్నారసు లు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత పట్ల ఉద్యోగులు పౌరులను ప్రభావితం చేయాలి

-ప్రసన్న కుమార్, డిఎస్పీ



**తెలంగాణ పత్రిక, సూర్యాపేట జనవరి 16**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రోడ్డు భద్రత మహోత్సవాలు, పోలీసు అధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు శుక్రవారం సూర్యపేట పట్టణ మున్సిపల్ కార్యాలయం నందు సూర్యాపేట పట్టణ, సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో రోడ్డు భద్రత, అరైవ్ ఎలైవ్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డివిస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్డు ప్రమాదాల వల్ల ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయని రోడ్డు ప్రమాదాలను రోడ్డు ప్రమాదం మరణాలను తగ్గించడంలో ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా ఉండాలని సూచించారు, రోడ్డు భద్రత పట్ల సామాన్య ప్రజలను పౌరులను యువతను ప్రభుత్వ ఉద్యోగులు ప్రభావితం చేయాలని కోరారు, ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉన్నదని అన్నారు. ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడప వద్దని, హై స్పీడ్ తో వాహనాలు నడప రాదని తెలిపారు. పిల్లలకు వాహనాలు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని సూచించారు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కార్యక్రమాల పట్ల ఉద్యమంలా అవగాహన కార్యక్రమాలు, ఉద్యోగులు, పౌరులు దీనిలో భాగస్వామ్యం కావాలని కోరారు. రోడ్డు భద్రత పట్ల నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాద రహితంగా వాహనాలు నడుపుతామని కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, ఎంఈఓ శ్రీనివాస్, ఆర్ ఎం ఓ లక్ష్మణ్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, టౌన్ ఎస్ఐ లు మహేంద్ర నాథ్, శివ తేజ, ఐలయ్య, ఏఎంవిఐ విక్రమ్, ఏ ఎం వి ఐ సంపత్ పాల్గొన్నారు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# " సిఆర్పిఎస్ జాన్ ఎంపికైన యువకుడికి సన్మానం!

**సదాశివనగర్, జనవరి16(తెలంగాణ పత్రిక):**

సదాశివనగర్ మండలంలోని వజ్జపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ సిఆర్పిఎఫ్ ఉద్యోగానికి ఎంపిక కావడంతో ఆర్యక్షత్రియ యువకులు శాలువా,పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామంలో యువకులు ప్రభుత్వ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# దేవరుప్పులలో అరైవ్ అండ్ అలైవ్




**దేవరుప్పుల, జనవరి 16 (తెలంగాణ పత్రిక):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా దేవరుప్పుల తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అహ్మద్, ఎస్సై ఊర సృజన్ కుమార్ ప్రభుత్వ కార్యాలయాల్లోని సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ యొక్క వాహనాలలో క్షేమంగా ఇంటి నుంచి బయలుదేరి అదేవిధంగా తిరిగి క్షేమంగా ఇంటికి వెళ్లాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, హెల్మెట్ ధరిస్తూ, త్రిబుల్ రైడింగ్ చేయకుండా, సెల్ఫోన్ మాట్లాడకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజు, కార్యాలయ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 18న పాలేరుకు సీఎం రేవంత్ రెడ్డి






**- రూ. 362 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**- చారిత్రక ఘట్టం.. మేడారంలో రాష్ట్ర క్యాబినెట్ భేటీ: మంత్రి పొంగులేటి**

తెలంగాణ పత్రిక జనవరి 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఏదులాపురం మున్సిపాలిటీ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత ఉమ్మడి జిల్లాల పర్యటనలో భాగంగా ఈ నెల 18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం రూ. 362 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు.పాలేరు గడ్డపై అభివృద్ధి పండుగ మద్దులపల్లిలో జేఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపన, నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం చేయడంతో పాటు.. మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులను సీఎం ప్రారంభిస్తారు. అదేవిధంగా మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ ను ప్రారంభిస్తారు. అలాగే కూసుమంచిలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొంటారని వివరించారు. ఇదే వేదికగా రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల సన్నద్ధతపై ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తలతో సీఎం దిశానిర్దేశం చేయనున్నారని పొంగులేటి తెలిపారు.తొలిసారిగా హైదరాబాద్ వెలుపల క్యాబినెట్ భేటీ. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా ఈ నెల 18న మేడారంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం (క్యాబినెట్ మీటింగ్) నిర్వహించనున్నట్లు పొంగులేటి ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వెలుపల క్యాబినెట్ భేటీ జరగడం ఇదే ప్రథమమని పేర్కొన్నారు. "గత ప్రభుత్వంలా ఎన్నికల వేళ బొమ్మలు చూపడం మా అలవాటు కాదు.. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పనిచేసే ప్రభుత్వమిది" అని స్పష్టం చేశారు. కుంభమేళాకు మించి మేడారం ఏర్పాట్లు సమ్మక్క-సారలమ్మ జాతరను కుంభమేళా కంటే అద్భుతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు. మేడారంలో కాకతీయుల నాటి వైభవం ఉట్టిపడేలా నిర్మించిన రాతి కట్టడాలను 19వ తేదీ ఉదయం ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు. అలాగే గడువు ముగిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## హైదరాబాదులో జరిగే 14వ జాతీయ మహాసభను జయప్రదం చేయాలి



మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 16:(తెలంగాణ పత్రిక):-

ఈరోజు మిర్యాలగూడ టూ టౌన్ లో పోరాటాలకు పురిటిగడ్డ అయిన తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో ఈనెల 25,26,27,28వ తేదీలలో జరగబోయే 14వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలి జనవరి 25న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని అన్నారు. మహాసభల విజయానికి సంకేతంగా బెలూన్లను ఎగరవేశారు ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ మహిళలను ఇంకా రెండవ పౌరురాలు గానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయని. మహిళలకు పని ప్రదేశాలలో భద్రత కల్పించాలని చట్టాలు ఎన్ని ఉన్నా వాటిని అమలు పరచడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని. సమాజంలో మహిళలు సగభాగం ఉన్న మహిళలు చట్టసభలలో 33% రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాళు ,, కొంపెల్లి కౌసల్య తంగేళ్ల నాగమణి, ఐద్వా నాయకు రాళ్లు స్వప్న, మాధవి, రాధ, ఐశ్వర్య, రమ్య, లావణ్య, లహరి, పాల్గొన్నారు.ద

## టెక్నికల్ సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన



కామారెడ్డి ,జనవరి 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

-తీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా కామారెడ్డి ఆర్టీసీ డిపోలోని మెకానికల్ గ్యారేజ్‌లో టెక్నికల్ సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల ఇన్‌స్పెక్టర్ కె. మధుకర్ మాట్లాడుతూ, ఆర్టీసీ బస్సులకు నిర్దేశిత కాల వ్యవధిలో సకాలంలో సర్వీసులు చేయాలని సూచించారు. బస్సుల సాంకేతిక పరిస్థితిపై ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని, ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది శ్రవణ్, కృష్ణ తేజతో పాటు ఆర్టీసీ టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామలింగేశ్వర జాతర ఉత్సవాలు




ఇల్లంతకుంట జనవరి 16 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీరామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ జాతరకు మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుంటున్నారు. గురువారం శివ కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించగా, అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా హాజరై స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. శుక్రవారం మొక్కులు ఉన్న భక్తులు గండ దీపాలు వెలిగించారు మొక్కులను తీర్చుకున్నారు. సాయంత్రం ప్రధాన ఆకర్షణగా నిలిచే బండ్ల ప్రదక్షిణ కార్యక్రమం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి వాహనాలు, ఎడ్ల బండ్లతో భక్తులు ఆలయానికి చేరుకుని రామలింగేశ్వర స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఇల్లంతకుంట ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ పరిసరాలు, ప్రదక్షిణ మార్గాలు, రాకపోకల ప్రాంతాల్లో పోలీసులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు.

## దోటి కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు



చండూర్ తెలంగాణ పత్రిక16

చండూర్ మున్సిపల్ లో ఒకటో వార్డులోపట్టణంలోని దోటీ కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో సమక్షంలో సంప్రదాయ ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళాత్మక ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు. రంగురంగుల ముగ్గులతో మైత్రి మైదానం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. వారు భారతీయ సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా రూపొందించిన ముగ్గులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దోటి కిరణ్ యాదవ్ హాజరై, పోటీలను ప్రారంభించి వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా దోటి కిరణ్ యాదవ్, మాట్లాడుతూ, మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందించిన నిర్వాహకులు, విజేతలకు బహుమతులు. సమాజంలో సాంస్కృతిక విలువలను కాపాడేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేశారు.

## జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య

**-జర్నలిస్టు సంఘాల జేఏసి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి**




కామారెడ్డి జనవరి16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాద్‌లోని 'ఎన్టీవీ' కార్యాలయంపై జరిగిన దాడి, జర్నలిస్టుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ కామారెడ్డి జిల్లా జర్నలిస్టుల సంఘాల జేఏసి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ మధు మోహన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియాపై, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తెస్తూ, ప్రజలకు వార్తలను చేరవేసే క్రమంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తారని, అలాంటి వారిపై దాడులు చేయడం వారి మనోధైర్యాన్ని దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి పోలీసులు కార్యాలయంలోకి వెళ్లి అరెస్టు చేయడం సరికాదన్నారు. చట్ట పరంగా ముందుకు వెళ్లాలి తప్ప జర్నలిస్టులపై ఇలాంటి అణిచివేతను జర్నలిస్టు సంఘాలు ఖండిస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదంలో అజ్ఞాత వ్యక్తి మృతి



తెలంగాణ పత్రిక నిర్మల్ రూరల్ మండల్ జనవరి 16

రహదారి ప్రమాదంలో అజ్ఞాత వ్యక్తి మృతి: పోలీసులు విచారణ చేపట్టి, గుర్తింపు కోసం వివరాలను వెతుకుతున్నారు. .లింబాద్రీ, నిర్మల్ రూరల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ వివరాల ప్రకారం, నిన్న అనగా తేది:15.01.2026 రోజున రాత్రి అందాజ 20:50 గంటలకు భాగ్యనగర్ గ్రామ శివారం, మిషన్ భగీరత పంపు నిల్వ ఉంచిన ప్రదేశం దగ్గర లో చీఎ-44 రోడ్డు మీద నడుచుకుంటూ వెల్లుచున్న ఇక గుర్తు తెలియని 50-60 సంవత్సరాల వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు తీవ్రంగా గాయం అయి రోడ్డు మీద పడిపోయినాడు అని సమాచారం రావడం తో తన బ్లూ-కోర్ట్ సిబ్బంది తో అక్కడికి చేరుకొని చూడగా అట్టి వ్యక్తి తలకు తీవ్రమైన రక్త గాయం తో అపస్మారక స్తితి లో పడి ఉండగా వెంటనే తన సిబ్బంది సహాయం తో 108 అంబులెన్స్ ద్వారా అతడిని ప్రభుత్వ ఆసుపత్రి, నిర్మల్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి సుమారు 22:30 గంటల సమయంలో అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు . మృతుని వర్ణన (గుర్తింపు కోసం): వయస్సు: 50-60 సంవత్సరాలు అందాజ ఎత్తు: సుమారు 5 అడుగులు 2 అంగుళాలు దుస్తులు: ఎరుపు రంగు టీ-షర్టు, నలుపు రంగు నైట్ ప్యాంట్, నలుపు రంగు మొలత్రాడు. శారీరక లక్షణాలు: తెల్లటి గడ్డం, కుడి వైపు పక్కటెముకల సమీపంలో పుట్టుమచ్చ ఉన్నది సంఘటనపై నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినది, గుర్తు తెలియని వాహనం, డ్రైవర్ మరియు మృతుడి గుర్తింపు కోసం దర్యాప్తు చేస్తున్నాము. మృతుడి గుర్తింపు కోరుతున్న లేదా సమాచారం తెలిసిన వారు నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు సంప్రదించవచ్చు.

# మందు మత్తు పదార్థాలు మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలి --- ఎమ్మెల్యే జారె

**-జగ్గారంలో గ్రామపంచాయతీల స్థాయి వాలీబాల్ టోర్నీ ఘనంగా ప్రారంభం**

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 16




దమ్మపేట మండలం జగ్గారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్గారం బాలరాజుగూడెం రెండు గ్రామపంచాయతీల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తాను స్వతహాగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేసిన అనుభవంతో క్రీడలపై ప్రత్యేక మక్కువ కలిగి ఉన్నానని తెలిపారు క్రీడలు యువతకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు విశేష ప్రాధాన్యత ఇస్తోందని గ్రామీణ స్థాయిలో యువత చెడు వ్యసనాలు అసాంఘిక కార్యకలాపాల వైపు వెళ్లకుండా ఉండాలంటే క్రీడలే ఉత్తమ మార్గమని అన్నారు క్రీడల ద్వారా ప్రతిభ కనబరిస్తే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశాలు ప్రభుత్వాల ద్వారా కల్పించబడుతున్నాయని స్పష్టం చేశారు మద్యం మత్తు పదార్థాలు మారకద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వాటివల్ల సామాన్య కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు యువత క్రీడలపై దృష్టి సారించి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వంకా జానకిరాముడు కీసరి లక్ష్మీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పోలింగ్ స్టేషన్ల వారీగా తుది ఓటర్ల జాబితాను ప్రదర్శించిన మున్సిపల్ కమిషనర్




తెలంగాణ పత్రిక ,సూర్యాపేట జనవరి 16

మున్సిపల్ సాధారణఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్ల వారీగా తయారుచేసిన తుది ఓటర్ల జాబితాను ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయంలో ప్రదర్శించుట జరిగింది .. మరియు ఇట్టి జాబితాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం,ఆర్డివో మరియు ఎంఆర్ఓ కార్యాలయంలో ఉంచుట జరిగింది..ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ కిరణ్, మేనేజర్ బుచ్చి బాబు, టిపిఒ సోమయ్య ,ఆర్వో కళ్యాణి, సీనియర్ అస్సిటెంట్ నాగయ్య , బిఐ అఖిల్ , జూనియర్ అస్సిటెంట్లు యం.డి.గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ , వీరాస్వామి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారుద

# సదర్మాట్ బ్యారేజీ ద్వారా వేల ఎకరాలకు సాగునీరు




**-రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జనవరి 16 తెలంగాణ పత్రిక



నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామ సమీపంలో నిర్మించిన సదర్మాట్ బ్యారేజీని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సదర్మాట్ బ్యారేజీ ద్వారా వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. 2016 అక్టోబర్‌లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టును 676.592 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించగా, ఇందుకోసం 1,176 ఎకరాల భూమిని సేకరించారని పేర్కొన్నారు. ఈ బ్యారేజీ ద్వారా నిర్మల్ జిల్లా కడెం, ఖానాపూర్ మండలాల్లో 12 వేల ఎకరాలు, జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ప్రాంతాల్లో 5 వేల ఎకరాలు కలిపి మొత్తం 18,016 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో కడెం, ఖానాపూర్, కోరుట్ల మండలాల్లోని 34 గ్రామాల వ్యవసాయ భూములకు సాగునీరు అందనుందని వివరించారు. పాత సదర్మాట్ అనికట్, గంగానాలా ఆయకట్టు స్థిరీకరణకు 1.58 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నీటిని సాగు అవసరాలకు అనుగుణంగా విడుదల చేస్తామని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలతో పాటు, పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా ఐజ IPL ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన సీఎం సురేష్





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)16/01/26

ఐజ పట్టణం నందు సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ఐజ ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మాజీ కౌన్సిలర్ దీ=నా నాయకులు జవీ సురేష్ ... అనంతరం సీఎం సురేష్ గారిని టోర్నమెంట్ నిర్వాహకులు సత్కరించారు. క్రీడల ద్వారా మానసిక, శారిక ధారుడ్యం , ఆరోగ్యంగా ఉండటం ప్రధానం కాగా యువత మత్తు , జూదం తదితర వాటికి దూరంగా ఉండి ఆటలపై మక్కువ పెంచుకుని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సీఎం సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహక కమిటీ సభ్యులు దీ=నాం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున ,నవదీప్ గారు, దీ=నా నాయకులు అశ్వ మారెప్ప , మౌల , పాగుంట కిరణ్, పూజారి అశోక్ , నక్క నరేష్ కొండన్న , ఉత్తం సింగ్ గ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అవ్వ జాతర సందర్భంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ టౌర్నమెంట్ ను ప్రారంభించిన




**-మాజీ జడ్పీ ఛైర్ పర్సన్,గద్వాల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య ...**

**-ఘనస్వాగతం పలికిన గ్రామ ప్రజలు...**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక )16/01/26

ద్వాల్ మండల పరిధిలోని ఈడుగోనిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఈద్దమ్మ అవ్వ జాతర సందర్భంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ టౌర్నమెంట్ ప్రారంభోత్సవనికి ముఖ్యఅతిధి గా పాల్గొన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా నైపుణ్యతలు కలిగి ఉండాలి క్రీడల వల్ల మనకు శారీరకంగా మానసికంగా దృఢత్వం లభిస్తుంది క్రీడల వల్ల మనకు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగింది. విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. కబడ్డీ లో గ్రామీణ ప్రాంతాల్లో నుండి క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంపిక కావాలి అని ఆకాంక్షించారు. క్రీడాకారులు గెలుపు ఓటములు సమానమే స్వీకరించాలి. గెలిచిన ఓడిన నిరుత్సాహ పడకూడదు. ఓటమి విజయానికి నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, సర్పంచ్ లు, యువజన కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు, గ్రామస్తులు భారీఎత్తున పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్స్ ఫైనల్ పబ్లికేషన్ పూర్తి

**-మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్**

హుజురాబాద్ జనవరి 16 (తెలంగాణ పత్రిక)



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ పోలింగ్ స్టేషన్ లను ఫైనల్ పబ్లికేషన్ చేసి జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో ప్రచురించడం జరిగిందని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఫైనల్ పబ్లికేషన్ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, సీనియర్ అస్సిస్తేంట్లు వాణి, భాస్కర్, వార్డ్ ఆఫీసర్స్ లతో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కటికం దేవుని జాతర ఏర్పాట్లను పర్యవేక్షించిన సర్పంచ్

కామారెడ్డి ,జనవరి 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోనిశ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం గుండ్ల చెరువు దోమకొండ గ్రామంలోని దేవస్థానం లో మాగమ అమావాస్య జాతర సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలో పరిశుభ్రత గురించి ఐరేని నర్సయ్య సర్పంచ్ బొమ్మరి శీను ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు బత్తిని సునీత సిద్ధిరాములు కాముండ్ల చంద్రకళ బాల్నర్సు పాలకుర్తి శేఖర్ శివరాం మందిర్ దేవస్థానం చైర్మన్ కొండ అంజయ్య సభ్యులు కార్యనిర్వాణా అధికారి యొక్క కార్యక్రమంలో పాల్గొని పర్యవేక్షించారు.

# సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు

తెలంగాణ దినపత్రిక :జనవరి16. బోధన్ మండలం:

బోధన్ పట్టణంలోని గురువారం రోజు శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ అధ్యక్షులు అశోక్ కులకర్ణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలు, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయంలో తెల్లవారుజామున ఉదయం నుంచి అర్చకులు భక్తిశ్రద్ధలతో బాబాకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, విశిష్ట పంచామృత అభిషేకం, పుష్పల అలంకరణ మంగళ వాయిద్యాల నడుమ సుప్రభాత సేవ, హారతితో ఉత్సవం ప్రారంభమయ్యాయి. బాబా అలంకరణ అనంతరం భక్తులందరికీ పెద్ద సంఖ్యలో పాదదర్శనానకి అనుమతించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు అశోక్ కులకర్ణి మాట్లాడుతూ బాబాకు అత్యంత ప్రీతిపాత్రమైన గురువారం రోజే ఈ 26వ వార్షికోత్సవం వేడుక రావడం విశేషం మని అన్నారు. గురువారం నాడు ఆలయ వార్షికోత్సవ వేడుకలు కావడం వలన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ వార్షికోత్సవ వేడుకను విజయవంతం చేశారని తెలిపారు ఆలయమున సంధ్య సమయమున బాబా పల్లకి సేవ శేజహారతి కార్యక్రమం జరుగునని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అశోక్ కులకర్ణి రావు, కోశాధికారి మురళి , కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి , సింధు విజయ్, సుధాకర్ చారి, నర్మదా, అర్చకులు స్థానిక భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

-రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన




మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 16:(తెలంగాణ పత్రిక):-

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఉద్యమాలతో తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అఖిల భారత కిసాన్ సభ పిలుపుమేర కు శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యానర్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యవసాయ కూలీల కు వ్యతిరేకంగా అనేక చట్టాలు తీసుకొచ్చిందని ఆరోపించారు. దీనివల్ల పేదలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా చేయాలని ప్రయత్నం చేస్తుందన్నారు. దాని ఫలితంగానే వికాసత్ భారత్ విబీ జీ రాంజీగా పేరు మార్చారని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని ప్రైవేటు పరం చేసేందుకు కొత్త చట్టాలు తెస్తున్నారని చెప్పారు. ఉపాధి హామీ పథకానికి యధావిధిగా కొనసాగించి పని దినాలు పెంచాలన్నారు. రైతులు పండించిన పంట కు కనీస మద్దతు ధర అందేలా ప్రభుత్వం చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికల కోసం తెచ్చిన 4 లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, కోడిరెక్క మల్లయ్య, వెంకట్ రెడ్డి, గోవింద్ రెడ్డి వెంకటేశ్వర్లు, భాషా తదితరులు పాల్గొన్నారు

# బోధన్ ఎమ్మెల్యేకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన. కొప్పర్తి సర్పంచ్

తెలంగాణ దినపత్రిక :జనవరి.16 బోధన్ మండలం:




బోధన్ మండల కొప్పర్తి క్యాంప్ గ్రామ సర్పంచ్ మెరద మెట్ల సతీష్ సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి ని, పుష్ప గుచ్చంతో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తీపి పదార్థాలు అందచేసి శాలువా తో ఘనంగా సన్మానించి హృదయపూర్వకంగా , భోగి మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిందగా మండల అధికారులకు గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ప్రజా ప్రతినిధులకు, సంక్రాంతి భోగి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి గ్రామంలోని ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలిగించాలని, రైతులకు మంచి పంటలు పండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని, గ్రామ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు.

# మేడారం సమ్మక్క సారక్క పైడిధరాజు జంపన్న చరిత్ర శృతి వనం ఏర్పాటు చేయాలి

-ఎం సి పి ఐ యూ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య

ఉమ్మడివరంగల్‌జిల్లాప్రతినిధి జనవరి 16 తెలంగాణ పత్రిక







ములుగు జిల్లా కేంద్రంలో జంగిలి సుధాకర్ నివాసములో పార్టీ డివిజన్ కమిటీ సమావేశం కామ్రేడ్ మాదాసు ఆదిరెడ్డి అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న పాలకులు 251 కోట్లు ఖర్చుపెట్టి ఆదివాసి సంప్రదాయం ఆదివాసి జీవన విధానం వారి యొక్క చరిత్రకు సంబంధించిన కట్టడాలు నిర్మిస్తున్న ప్రభుత్వం వీరుల పోరాట చరిత్రను కనుమరుగు చేస్తున్న ప్రభుత్వాలు అని అన్నారు,మేడారం ఆసియా ఖండంలో అని అతిపెద్ద జాతరగా జరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం గత పాలకులు ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంత ఆర్భాటం తో జాతర జరుపుతున్నప్పటికీ జాతరలో అధిక నిధులు కేటాయించి ఖర్చుపెట్టినప్పటికీ వీరుల చరిత్రను ప్రజల ముందు ఉంచటంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు కాకతీయ రాజుల సైన్యాలతో పోరాడి మరణించిన పైడిద రాజు జంపన్న సమ్మక్క సారక్క వీరమరణం పొందినారు . ఆదివాసీలపై వరంగల్ కోట కాకతీయ రాజుల పన్నులు కట్టాలని పన్నులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో మరణించిన చరిత్రను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేసినారు ,వ్యాపార దృక్పథంతో కాంట్రాక్టర్లు దళారుల కోసం ప్రజల డబ్బును ఖర్చు చేస్తున్న ప్రభుత్వం చరిత్రను రాబోయే తరాల ముందు ఉంచితే పాలకులపై తిరుగుబాటు చేస్తారని ఆదివాసి వీరుల స్ఫూర్తిని తీసుకొని ప్రభుత్వాలపై రాష్ట్ర ప్రజలు తిరుగుబడతారని ప్రభుత్వాలు చరిత్రను కనుమరుగు చేస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ ఈనెల 18వ తారీకు రాష్ట్ర క్యాబినెట్ సమావేశం మేడారంలో జరుగుతున్న సందర్భంలో సమ్మక్క సారక్క చరిత్రను కాకతీయ రాజుల దుర్మార్గపు దాడులను ప్రజలకు వివరించాలని ప్రజాస్వామ్య ప్రభుత్వం ప్రజలకు నిజం చెప్పాలని అన్నారు ,వ్యాపార దృక్పథంతో మహా జాతరను జరపడంకాకుండా వీరుల చరిత్ర శిలాఫలకాలపై పొందుపరచాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి జంగిల్ సుధాకర్ సభ్యులు వడ్లూరు వెంకన్న మాదాసాదిరెడ్డి పాల్గొన్నారు

# బెల్లాల్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల ఆట పోటీలు








తెలంగాణ దినపత్రిక :జనవరి.16 బోధన్ మండలం:

బెల్లాల్ గ్రామంలో.సర్పంచ్ రామావత్ రాజు నేతృత్వంలో సంక్రాంతి వేడుక భాగంగా క్రీడా మరియు సాంస్కృతిక ఆటలైన ముగ్గుల పోటీలు మ్యూజికల్ చైర్ వాలీబాల్ ఆటలు నిర్వహించారు. ఈ పోటీలు మహిళల యువతులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నైపుణ్యంతో రంగురంగుల ముగ్గులు వేసి గ్రామానికి పండుగ శోభను తీసుకువచ్చారు. మ్యూజికల్ చైర్ పిల్లలకు నిర్వహించిన ఆట పోటీల్లో ఎంతో వినోదాన్ని పంచింది. వాలీబాల్ పోటీలో.యువతలో గ్రామస్తుల్లో అత్యంత ఉత్సాహాన్నినింపాయి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జల్ల అన్నపూర్ణ గౌడ్, వార్డ్ నెంబర్స్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పోటీలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు గ్రామ సర్పంచ్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్.రామావత్ రాజు మాట్లాడుతూ ఇలాంటి పోటీ కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభ బయటకు రావడమే కాకుండా, గ్రామస్తుల మధ్య సత్సంబంధాలు పెరుగుతాయి.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సర్పంచ్ రామావత్ రాజు ఉప సర్పంచ్ జల్ల అన్నపూర్ణ గౌడ్ సెక్రెటరీ గంగాధర్ వార్డ్ మెంబర్ సంక బాయ్, సతీష్, రూప్ సింగ్, మల్లేష్,సంగీత, కవిత, గ్రామ పెద్దలు బుర్రిలక్ష్మణ్, శ్రీనివాస్, సమ్మయ్య, నాగులు, జాకీర్, లలిత, చందర్ లక్ష్మణ్ రాజేందర్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజా గౌడ్ భీమ్ సింగ స్వామి సంతోష్ రఫీక్ సద్దాం శ్రీనివాస్ లింగం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లాల్ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయునికి ఘన సన్మానం

తెలంగాణ దినపత్రిక :జనవరి.16 బోధన్ మండలం:



బెల్లాల్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు నీలం కుమారస్వామి గణితంలో ఉన్నత స్థాయి ప్రతిభను పెంపొందించాలనే లక్ష్యంతో తను రచించిన “నీలిమాస్ బేసిక్ మ్యాథమెటిక్సు ఈ పుస్తకాన్ని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నికోలస్ సీక్రెట్ డైరెక్టర్ రమేశ్ మరియు ఎమ్మెల్సీ అంజిరెడ్డి చేతుల మీదుగా ఇటీవల ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెల్లాల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ అన్నపూర్ణ, గ్రామ కార్యదర్శి గంగాధర్ , కారోబారి లింగం , వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు సమయ్యా, నీలకంఠ గౌడ్, రాజు గౌడ్, లక్ష్మణ్, రాజేందర్, ఉపాధ్యాయుని నీలం కుమారస్వామి ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం రచయిత నీలం కుమారస్వామి మాట్లాడుతూ, ఈ పుస్తకం ద్వారా. విద్యార్థులలో గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, చదువుకున్న తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు గణితాన్ని సులభంగా, ఆసక్తికరంగా నేర్పించవచ్చని తెలిపారు. గణితాన్ని సులభంగా అర్థమయ్యే విధంగా రూపొందించడమే ఈ పుస్తక ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, సెక్రెటరీ, కరోబార్ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందూరును నిజామాబాద్‌గా మార్చారు

-మొదటి పేజీ తరువాయి :శ్రీరాముడికి బీజేపీ మెంబర్ షిప్ ఉందని అనుమానం ఉంటే వెళ్లి చూసుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌కు తెలిపారు. ముస్లిం అంటే కాంగ్రెస్ అంటున్నారు.. మీ పార్టీకి సున్తీ అయిందా పోయి చూసుకోవాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పహల్గాంలో హిందువులా? ముస్లింలా? అని చూసి కాల్చి చంపారని గుర్తు చేశారు. శ్రీరాముడికి బీజేపీ మెంబర్ షిప్ ఉందని అన్నారు. కొంత మంది హిందువుల్లో చెడ పుట్టారన్నారు. తెలంగాణ మొత్తం కాషాయమయం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎక్కడుందో కవితను అడిగితే చెబుతుందన్నారు.. రేపు సిరిసిల్లలో కూడా చూపిస్తామన్నారు. ఇందూర్‌కి దమ్ముంటే రా అని కేటీఆర్‌కి సవాల్ విసిరారు. చెన్నారెడ్డి సీఎంగా రాజీనామా చేసే వరకు రాష్ట్రంలో మత ఘర్షణలు జరిగాయని ఎంపీ అరవింద్ తెలిపారు. గొడవలకు కారణం కాంగ్రెస్.. అప్పట్లో సత్తయ్య ఏసీపీని చంపితే ఆ నిందితులను బయటకు తెచ్చింది మజ్లిస్.. తిన్న తిండి అరగక హిందూ దేవాలయాల మీద పడుతున్నారు.. దీనికి కారణం రేవంత్ రెడ్డి.. ఇచ్చేది దొంగ వాగ్దానాలు.. హిందూ దేవుళ్ళ మీద ఓట్లు.. గులాంలుగా మారి పోయి హిందువులను తాకట్టు పెడుతున్నారు.. నూటికి నూరు శాతం ఇందూర్ కార్పొరేషన్‌పై బీజేపీ జెండా ఎగురవేస్తాం.. నిజామాబాద్ పేరును ఇందూర్‌గా మారుస్తాం? తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తాం.. నిజాంను ఒకే సారి నేను గాడిద అని ఒక్కసారి అంటే దానిపై రాద్ధాంతం చేస్తున్నారు.. నిజాం చరిత్రలో దుర్మార్గమైన రాజు గానే మిగిలి పోతారు.. ఆయన పేరు చెబితే హిందువులకు గుర్తుకు వచ్చేది అయన చేసిన మారణకాండనే.. ముస్లింలకు అవాస్ యోజన కింద ఇల్లు, ఫ్రీ రేషన్, ఫ్రీ వాక్సినేషన్ మోడీ ఇస్తున్నారు.. ముస్లిం దేశాలకు కూడా వ్యాక్సిన్ పంపించారు.. మీ పిల్లలకు విద్యా, వైద్యం ఇస్తుంది.. నిజాం అంత వెనుకోసుకొస్తున్నా.. రేవంత్ రెడ్డి ఏం చేశారని ఓట్లు వేస్తున్నారు.. ఇన్ని చేసినా మోడీకి ఎందుకు వేయడం లేదు.. ఇదేనా మీ ఇమాందారీ..అని ఎంపీ వ్యాఖ్యానించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## మొంత తుఫాన్ నష్టాన్ని అంచనా వేసేందుకు పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటన నిర్వహించిన కేంద్ర బృందం





**వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 16 తెలంగాణ పత్రిక**

జిల్లాలో ఇటీవల సంభవించిన మోంథా తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ బృందం శుక్రవారం వరంగల్ జిల్లా వరంగల్ నగరంలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించింది.నలుగురు ప్రతినిధులు పొన్ను స్వామి, నిశాంత్ మిశ్రా, శశివర్ధన్, రాహుల్ బఖేటిలతో కూడిన కేంద్ర బృందం, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయిలతో కలిసి వరంగల్ నగరంలోని ఎన్.ఎన్. నగర్, ఎన్టీఆర్ నగర్, మైసయ్య నగర్ తదితర కాలనీల్లో పర్యటించింది. ఈ సందర్భంగా తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన నివాస గృహాలు, గృహాలకు జరిగిన నిర్మాణ నష్టం, వాహనాలు, గృహ సామగ్రి నష్టం, నీట మునిగిన ట్రాన్స్‌ఫార్మర్లు, కూలిపోయిన విద్యుత్ స్తంభాలు తదితరాలను కేంద్ర బృందం పరిశీలించింది. బాధితుల నుంచి నేరుగా సమాచారం సేకరించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంది.అనంతరం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని చంద్రుగొండ, బొగ్గులకుంట తండా, దీక్షకుంట గ్రామాల్లో పర్యటించిన కేంద్ర బృందం, తుఫాన్ కారణంగా ధ్వంసమైన రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జీలు, నీట మునిగిన వరి పంట, దెబ్బతిన్న పంట పొలాలు, పశువుల నష్టం తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించింది. దీక్షకుంట గ్రామంలో కూలిపోయిన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు తమ పంటలకు జరిగిన నష్టాన్ని కేంద్ర బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ విజయలక్ష్మి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గౌతమ్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పశుసంవర్ధక అధికారి బాలరాజు, ఆర్డీఓ సుమా, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీర్ ఇజ్జగిరి, జీడబ్ల్యూఎంసీ ఎస్ఈ సత్యనారాయణ, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఇరిగేషన్, రెవెన్యూ, విద్యాశాఖలతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. తుఫాన్ వల్ల జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి, నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు కేంద్ర బృందం తెలిపింది.

# డ్రగ్స్ కు దూరంగా ఉంటే ఆరోగ్యానికి మేలు

**– టి.వివేక్, ఎస్సై, రాజగోపాలపేట**

**నంగునూరు, జనవరి 16(తెలంగాణ పత్రిక):**

ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి యువత మత్తు పదార్థాలకు(డ్రగ్స్ కు) దూరంగా ఉండాలని రాజగోపాలపేట ఎస్సై టి.వివేక్ సూచించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాలలో సంక్రాంతి పురస్కరించుకుని 'యాంటీ డ్రగ్ అండ్ హెల్త్ అవేర్‌నెస్ 5కె రన్ల నిర్వహించారు. గట్లమల్యాల గ్రామానికి చెందిన వంటేల గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య శ్రీమతి వంటేల లక్ష్మి, కుమారుడు జీవన్ రెడ్డి ఈ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజగోపాలపేట ఎస్సై టి.వివేక్ ముఖ్య అతిథిగా హాజరై 5కె రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై టి.వివేక్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మత్తు కాదు, జీవితం కావాలి అనే





నినాదంతో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత గ్రామాలు, ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచిన దండ్ల మల్లేశం ప్రథమ స్థానంలో నిలవగా, బానోతు రోహిత్ ద్వితీయ స్థానాన్ని, దండ్ల చందు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజేతలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంగ నరేష్, ఉప సర్పంచ్ తిప్పని శ్రీనివాస్, వార్డు సభ్యులు, ఆరోగ్య,వైద్య సిబ్బంది బిందు, ఆశ వర్కర్లు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిభా ఉపకార వేతనం నుంచి దివ్యాంగురాలికి ఆర్థిక సాయం

**-ప్రతిభా ఉపకార వేతనం నుంచి దివ్యాంగురాలికి ఆర్థిక సాయం**
**-మానవతను చాటుకున్న కేంద్రీయ విశ్వవిద్యాలయ ద్యార్థి**
**-హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాల విద్యార్థి హిందూజా ఉదారత**

**నంగునూరు జనవరి 16 (తెలంగాణ పత్రిక):**

హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయంలో హిందూజా అనే విద్యార్థిని తన మెరిట్ స్కాలర్షిప్ (ప్రతిభా ఉపకార వేతనం) నుంచి దివ్యాంగురాలికి ఆర్థిక సాయం అందించి ఉదారతను చాటుకుంది. సిద్ధిపేటకు చెందిన చింత హిందూజా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలంలో డిగ్రీ చదువుతోంది. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన గ్రామానికి చెందిన దివ్యాంగురాలైన రజిత భర్త మధు ఆటో నడుపుతూ,కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. మూడేళ్ల కిందట మధు మరణించాడు. దీంతో దివ్యాంగురాలైన రజిత తన ముగ్గురు పిల్లల సంరక్షణ, పోషణ కొరకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. తెలంగాణ దివ్యాంగుల ఐక్య కార్యాచరణ కమిటీ కమిటీ ప్రతినిధులు, సిద్ధిపేట దివ్యాంగుల స్వచ్ఛంద సంస్థ అసోసియేషన్ నిర్వాహకులు బొంగోని శ్రీశైలం, పిల్లి అంజయ్య, దివ్యాంగుల జేఏసీ కార్యదర్శి గంధమాల జగన్ తదితరుల ద్వారా రజిత దుస్థితిని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో డిగ్రీ చదువుతున్న చింత హిందూజా తెలుసుకున్నారు. తన మెరిట్ స్కాలర్షిప్ నుంచి దివ్యాంగురాలైన రజితకు ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. దేంట్లో భాగంగానే సంక్రాంతి పండుగకు ఇంటికి వచ్చిన హిందూజా శుక్రవారం తన



తల్లిదండ్రులు చింత శ్రావణి, సంతోష్ కుమార్ లతో కలిసి నంగునూరుకు వెళ్లారు. దివ్యాంగురాలైన రజిత ఇంటికి వెళ్ళి మనోధైర్యం చెప్పారు. హిందూజా తన మెరిట్ స్కాలర్షిప్ రూ.అయిదు వేలను రజితకు అందించారు. ఆర్థిక సహాయం చేసిన హిందూజాకు రజిత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంక్షాపూర్ విజయ్ కుమార్, జగన్, బంగారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**- కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం**
**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధిస్తాం**
**- డీసీసీ ప్రధాన కార్యదర్శి నాగరాజ్ యాదవ్**

**సిద్దిపేట/చిన్నకోడూరు, జనవరి 16 (తెలంగాణ పత్రిక):**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ ,ఎంపిటిసిలు మెజారిటీ సీట్లు సాధిస్తామని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. శుక్రవారం చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన పలువు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మీసం నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని.., అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని ప్రజలోకి తీసుకెళ్లాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని ప్రజలోకి తీసుకెళ్లే విధంగా ఇంటింటికి వెళ్లే విధంగా పార్టీని బలోపేతం చేసేవిధంగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు బబ్బూరు (యేసు) కనకయ్య, మన్నే రాములు, కొలను చెంద్రయ్య, బబ్బూరు యాదగిరి, రవి,



మీనయ్య, జంగపల్లి మల్లేశం, భూమయ్య, రాజయ్య, దుర్గయ్య, యాదగిరి తదితరులు పార్టీలో చేరినట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల మల్లేశం, గుండు వెంకట్, బర్ల స్వామి, ఒగ్గు కిసాన్, జేరిపోతు బాబు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఆర్ ఎఫ్ ఫిట్నెస్ వ్యాయమ పోటీలు



**తెలంగాణ దినపత్రిక :జనవరి.16 బోధన్ మండలం:**

బోధన్ పట్టణంలోని ఆర్ ఎఫ్ ఫిట్నెస్ వ్యాయమ శాలలో వామప్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిమ్ ఫిట్నెస్ బాడీ బిల్డర్ నవ్య కన్స్ట్రక్షన్ ప్రోప్రైటర్ అలపాటి వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు సహవాసాలు చేయకుండా చెడు దారిలో నడవకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు. ప్రతి ఒకరు వ్యాయామం చేయడం వల్ల శరీరం దృఢంగా ఉంటుందని మేదస్సు పెరుగుతుందని అన్నారు. ఈ వ్యాయమ గెలుపొందిన విజేతలకు 2000 రూపాయల బహుమతులు అందజేశారు.

## గండిపేట గండి మైసమ్మ జాతరను దర్శించుకున్న ఇండిగో ఎయిర్లైన్స్ మేనేజర్ అరుణ్ గిరి ప్రభు




**రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 16, తెలంగాణ పత్రిక.**

పండుగలు సాంప్రదాయానికి ప్రతీకలని ఇండిగో ఎయిర్లైన్స్ మేనేజర్ అరుణ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో శు క్రవారం గండిపేట లో గల గండి మైసమ్మ జాతర ఎంత వైభవంగా జరుగుతుందని గండిమైసమ్మ జాతరని శుక్రవారం ఇండిగో ఎయిర్లైన్స్ మేనేజర్ అరుణ్, సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పుణ్యపు ప్రభు, కావలి మల్లేష్, శ్రీనివాసచారి గండి మైసమ్మ జాతర దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఇండిగో ఎయిర్లైన్స్ మేనేజర్ అరుణ్ మాట్లాడుతూ పండుగలు మన సాంప్రదాయానికి నిలయాలన్నారు. పండగల పరమార్థం ముక్తి మార్గమేనని ఆయన అన్నారు. మన యొక్క సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకి అందజేయాలన్నారు. అన్యపు ప్రభు నర్రా గిరి మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలని, పండగల ద్వారా ఆధ్యాత్మిక భావం పెంపొందుతుందని తద్వారా ఈర్ష ద్వేషాలకు ఉండదన్నారు.

## ప్రవేట్ మినీ మూవీ థియేటర్ హాళ్ల ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన

**హుజురాబాద్ జనవరి 16 (తెలంగాణ పత్రిక)**




హుజురాబాద్ రవాణా శాఖ ఆధ్వర్యం లో హుజురాబాద్ ప్రైవేట్ మినీ థియేటర్ ద్వారా రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం అనేది ప్రజల్లోకి త్వరగా చేరువయ్యే ఒక శక్తివంతమైన మార్గం. సందర్భంగా హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ రోడ్డు భద్రతకు సంబంధించిన లఘు చిత్రాలను లేదా ప్రకటనలను ప్రదర్శించడం ద్వారా ప్రేక్షకుల పై, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపే వీడియోలు. సినిమా అయిపోయిన తర్వాత వాహనదారులు వెళ్లేటప్పుడు, పార్కింగ్ సిబ్బంది ద్వారా హెల్మెట్ ధరించమని సూచించడం లేదా మద్యం సేవించిన వారిని గుర్తించి హెచ్చరించడం వంటివి చేయవచ్చురోడ్డు భద్రతపై అవగాహన సదస్సురోడ్డు ప్రమాదాల్లో మొదట బాధితులు డ్రైవర్లేననీ, ప్రతి డ్రైవర్ రోజు వాహన భద్రత ప్రతిజ్ఞ చేసి ఇంటి నుంచి బయటకు వెళ్లాలని సూచించారు. తమ కుటుంబ, పిల్ల ల బాధ్యతను గుర్తుపెట్టుకొని జాగ్రతగా వెళ్లాలన్నారు. రోడ్డు ప్రమాదంతో డ్రైవర్ తోపాటు ఎదుటివారి జీవితా లు ఇబ్బందుల్లో పడతాయని తెలిపారు. అందరూ తప్ప నిసరిగా ట్రాఫిక్‌రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని పిలుపునిచ్చారు. ప్రయాణికులతో మర్యాదగా ఉండాలని సూచించారు. డ్రైవింగ్‌లో ఉన్నప్పుడు ఫోన్ వాడొద్దు..డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రతి డ్రైవర్ ఫోన్ వినియోగించవద్దని హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు సూచించారు. అపరిచిత డ్రైవర్లు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్కూల్ ఆటోలు, బస్సుల్లో పరిమితికి మించి విద్యా ర్థులను తరలించవద్దన్నారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా సంక్రాంతి పండగ అంగరంగ వైభవంగా జరుపుకున్న సాలూర గ్రామ ప్రజలు

తెలంగాణ దినపత్రిక జనవరి 16ంసాలూరు మండలం



శ్రీ సాలూర మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మంజీరా పరివాహక ప్రాంతమైనటువె వంటి. సాలూరు గ్రామ ప్రజలు పంట చేనులలో ఆనవాయితీగా ప్రత్యేక పూజలు పంట చేన్లలలో పూజలు నిర్వహిస్తు ంటారు. గురువారం మకర సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామస్తులు వారి వారి పంట చేనులోకి వెళ్లి ప్రకృతి,సూర్య భగవానుడు,పశువులకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేక పూజలు చేశారు.కొత్త పంట ధాన్యం, చెరుక, నువ్వులు,బెల్లంతో చేసిన పిండివంటలతో భగవంతుడు, ప్రకృతికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సంపద,సంక్షేమాన్ని కోరుకున్నారు.ప్రతి సంవత్సరం మకర సంక్రాంతి రోజున పంట చేనులలో ఈ విధంగా పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందని గ్రామ పెద్దలు, రైతులు స్పష్టం చేశారు.ఈ పూజా కార్యక్రమాలలో గ్రామపెద్దలు ,గ్రామస్తు లు,రైతులు,మహిళలు,చిన్నారులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాత్రిని పురస్కరించుకొని వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించిన మహమ్మదాపూర్ సర్పంచ్



తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్ : జనవరి16:-న్యూస్

వాలీబాల్ విలేజ్ ప్రీమియర్ లీగ్ సీజన్-1 పాట్లోళ్ళ అశ్విని సంగమేశ్వర్ పాటిల్ మహమ్మదాపూర్ సర్పంచ్ అద్వర్యం లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాయించడం జరిగింది ఇందులో విన్నర్ ప్రైజ్ రూడే రెబ్బేల్స్ రన్నర్ ప్రైజ్ శ్రీరామ్ ముఖ్య అతిథిగా Ci సార్ రావడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంగమేశ్వర్ పాటిల్ బస్వారాజ్ పాటిల్, రాజారామ్ మారుతీరావు, ఉపసర్పంచ్ శ్రీనివాస్, సిద్దన్న, దుర్గన్న ఆర్గనైజర్, అశోక్, అంజి, మల్లికార్జున్, సంగమేశ్వర్, సంగు స్వామి, లోకేశ్వర్, క్రీడాకారులు ఉన్నారుజఱ సార్ రావడం జరిగింది. Ci ఈ కార్యక్రమం లో సంగమేశ్వర్ పాటిల్ బస్వారాజ్ పాటిల్, రాజారామ్ మారుతీరావు, ఉపసర్పంచ్ శ్రీనివాస్, సిద్దన్న, దుర్గన్న ఆర్గనైజర్, అశోక్, అంజి మల్లికార్జున్, సంగమేశ్వర్, సంగు స్వామి, లోకేశ్వర్,క్రీడాకారులు ఉన్నారు

## ఘనంగా బహుజనుల ఆశజ్యోతి బెహన్ కుమారి మాయావతి గారి 70వ జన్మదిన వేడుకలు

- మాయవతిని ప్రధానిగా చేయడమే మన ముందున్న లక్ష్యం.
- రాష్ట్ర కో ఆర్డినేటర్ దాగిల్ల దయానంద్ రావు.



(కరీంనగర్ జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి)

బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రెవిన్యూ గార్డెన్‌లో బహుజన్ సమాజ్ పార్టీ ఆదినాయకురాలు బహుజనుల ఆశజ్యోతి బెహన్ కుమారి మాయావతి గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద్ రావు గారు రాష్ట్ర కమిటీ సభ్యులు మాతంగి అశోక్ గారితో కలిసి హాజరైన అయన మాట్లాడుతూ భారత దేశంలోని అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌కు నాలుగు సార్లు ముఖ్య మంత్రిగా పనిచేసి అనేక కార్యక్రమాలు చేసి అక్కడున్నటువంటి పేద బడుగు బలహీన వర్గాల అందరికీ ధిక్సూచిగా నిలిచినటువంటి గొప్ప నాయకురాలుగా మాయావతి గారిని ఆయన అభివర్ణించారు.అదేవిధంగా లక్షల ఎకరాలు భూములు పంచి ఇక్కడ చేస్తున్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఏదైతే ఉందో వాటిని మొట్టమొదటగా ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు కట్టించి ఇచ్చినటువంటి గొప్ప నాయకురాలు బహెన్ కుమారి మాయావతి గారని ఆయన కొని యాడారు. రానున్న రోజుల్లో ఆమె ఆశయాలను కొనసాగిస్తూ మాయావతి గారిని ప్రధానమంత్రిగా చూడడమే మన ముందున్న లక్ష్యంగా అందరు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో 33 మంది ఎంపీల సంపూర్ణ మద్దతు తెలిపిన నాయకురాలు అని అన్నారు. మహనీయుల ఆశయాల సాధనలో బహుజనులకు రాజ్యాధికారం రుచి చూపించిన ఉక్కు మహిళా బహెన్ కుమారి మాయావతి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ లు కళ్లేపల్లి రాజేందర్,దొడ్డే సమ్మయ్య,పల్లె ప్రశాంత్ గౌడ్, వైనాల కార్తీక్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్, ఇరికిళ్ళ రాజనర్సయ్య,బాస్కె నాగరాజు,మురారి సదానందం, అంబాలా ప్రశాంత,కాలువల నరేష్,అక్కి బాలకిషన్,దొడ్డే శ్రీనివాస్, శనిగరపు రాజు,పేగ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రదర్శన

- బస్టాండ్ సెంటర్ లో జీవో ప్రతులను దగ్ధం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 16




కేంద్ర ప్రభుత్వం గత 11 సంవరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం (ప్రజల హక్కులను కాలరాయడమే కాక, రాష్ట్రాల హక్కులను హరిస్తూ రైతు వ్యతిరేక, కార్మిక చట్టాలను చేసింది. ఈ చట్టాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేయం జాతీయ కమిటీ పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జీవో ప్రతులను దగ్ధం చేయటం జరిగింది . అమర్లపూడి రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాని ఉద్దేశించి అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఇల్లెందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, బచ్చలకూర శ్రీను, ఏనుగు సాగర్, కందగట్ల సురేందర్,కోరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒక వైపున ప్రజాసంక్షేమం వల్లిస్తూ గత 11సంవరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చింది. చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ, అంబానీ వంటి బదాపెట్టుబడి దారులకు కట్టబెడుతున్నది. అత్యంత ప్రమాదకరమైన 4 లేబర్ కోట్లను అమలు, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, విబి-జి రామ్ జి చట్టం, బీమా రంగంలోనికి 100శాతం విదేశీ పనెట్టుబడులకు అనుమతి, అణు రంగంలోనికి ప్రవేట్ కంపెనీలకు అనుమతినిస్తూ అణు చట్టం చేసిందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా అధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో జనవరి 16న జరిగే నిరసన ధర్నాల్లో భాగంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, ప్రజలు, ఆధ్వర్యంలో 4 లేబర్ కోట్లను వ్యతిరేకెల్లాం. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కోట్లుగా సంక్షిప్తీకరించి చట్టాలు తీసుకువచ్చింది. 1. వేతనాల కోడ్ 2019 ప్రకారం పారిశ్రామిక వేత్తలు కనీస వేతనాలు ఇవ్వకుండా, తక్కువ వేతనాలతో పనులు చేయించుకోవడానికి వెసులు బాటు ఉందని ఇప్పటికే కనీస వేతనాలు కూడా లభించక కార్మికులు వేతనాల కొరకు ఆందోళనలు చేస్తున్నారు. 2, పారిశ్రామిక సంబంధాల కోడ్ అనగా కార్మికులు ట్రేడయూనియన్లు పెట్టుకోకుండా ఆంక్షలు పెట్టడం 3. సామాజిక భద్రత కోడ్ 2020, అసంఘటిత కార్మికుల ద్వారానే కార్పొరేట్ లాభాలు సంపాదించడం 4 వృత్తి రక్షణ, ఆరోగ్యం, పని పరిస్థితులు కోడ్, కార్మికుల కొరకు కోడ్ల వలన గతంలో 100 మంది. కార్మికులు పని చేసే పరిశ్రమను మూసివేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి ట్రేడ్ యూనియన్ చట్టాల కింద గుర్తించగా, మార్చిన విధానాల వల్ల ఆ సంఖ్యను 300లకు పెంచారు. 300 లోపు కార్మికులు పని చేసే కంపెనీపై ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యత ఉండదు. యాజమాని ఫ్యాక్టరీని లాకౌట్ చేయడం, లేఆఫ్ చేయడం, సరైన రక్షణ చర్యలు కల్పించక పోవడం లాంటి స్వేచ్ఛ కల్పించారు. ఇప్పటికే ఫ్యాక్టరీల్లో ప్రమాదాల వల్ల వందలాది మంది చనిపోతున్నారని అన్నారు వారికీ కనీస నష్ట వరిహారాలు ఇవ్వడం లేదు. లక్షల కేసులు లేబర్ కార్యాలయాల్లో పెండింగ్లో ఉన్నాయి. ఈ రంగంలో కార్పొరేట్ సంస్థలు తమ స్వలాభం కొరకే తప్ప కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడం, సామాజిక న్యాయం పాటించడం, (రిజర్వేషన్లు) సామాజిక బాధ్యత నిర్వర్తించడం, పన్నులు సక్రమంగా చెల్లించడం లాంటి పనులు చేయకుండా అక్రమ మార్గలద్వారా బిలియనీర్లుగా మారుతున్నారు. దేశ సంపదలో 1991లో 1 శాతం ఆస్తులు కల్గిన వారు, ఇప్పుడు ప్రస్తుతం 162 కుటుంబాలు. 25 శాతం దేశ సంపదను కల్గి ఉన్నారు. లక్షల కోట్లు మొండి బాకీలుగా బ్యాంకులకు రుణపడిఉన్నారు. ప్రస్తుత కోడ్ల వల్ల మరిన్ని వేల కోట్లు సంపదించడానికి, కార్మికుల వాస్తవ జీవన ఆదాయం తగ్గించడానికి మాత్రమే ఉపయోగ పడుతాయి. 29 చట్టాల స్థానంలో తెచ్చిన ఈ 4 కోట్లను పార్లమెంట్లో ఉపసంహరించుకునే వరకు సమైక్య ఉద్యమం కొనసాగిద్దాం. వికపిత్ భారత్- జి. రామ్ జో' చట్టాన్ని రద్దు చేయాలి వామపక్షాల పోరాట ఫలితంగా 2006 లో “మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం -2006“ రూపొందింది. దేశంలో 741 జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతున్నది. వాస్తవ వ్యయం ఈ విధంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ కే యం నాయకులు ఎం బిక్షం అన్న. కల్లన్న జాటోత్ కృష్ణ గోకినపల్లి ప్రభాకర్ ఆర్ బోస్ బానోతు. ధర్మ..బైరు వెంకన్న కల్లూరి కిషోర్ ఎం రాజశేఖర్ రమేష్ భానోత్ వీరన్న.తుపాకుల నాగేశ్వరావు ఎస్ కే ఉమర్ రాంమ్మూర్తి, మలుగూరి సుగుణ గుగులోతు రామచందర్ సాంబ గణేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 4.59 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు..





- నాణ్యత విషయంలో రాజీ పడేది లేదు..
- వాకింగ్ చేసే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు..
- ఐటీఐ కళాశాలలో 1.5 కోట్లతో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు..
- పట్టణంలో వెలుగులు నింపేలా సెంట్రల్ లైటింగ్లు..
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 16 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి పట్టంలోని ఐటీఐ కళాశాల మైదానంలో వాకర్ సౌకర్యార్థం రూ. 91 లక్షలతో, ఐటీఐ కళాశాలలో రూ. 1.5 కోట్లతో స్విమ్మింగ్ పూల్, . 39 లక్షల తో పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలో అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి సీసీ రోడ్డు, డ్రైనేజీ లు 29 లక్షలతో పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్లో వెయిటింగ్ హాల్ టాయిలెట్స్ నూతన నిర్మాణాలకు స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు శంకుస్థాపనలు చేశారు అనంతరం పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి తెనుగువాడలో 1.50 కోట్ల తో నూతన సెంటర్ లైటింగ్ ప్రారంభోత్సవాలు చేశారు అనంతరం పట్టణంలోని చందపల్లి 15,15,17 వార్డుల్లో 54 మంది లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పెద్దపల్లిలో జరుతున్న అభివృద్ధి కార్యక్రమాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. ఐటీఐ కళాశాలలో వాకింగ్ చేసే ప్రజలు మమ్మళి సంప్రదించగా వారి కోరిక మేరకు రూ. 91 లక్షలతో నూతన వాకింగ్ ట్రాక్ లైట్లతో పాటు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పట్టణం సుందరంగా మారుతుందని ప్రజలందరూ అభివృద్ధిని గమనిస్తున్నారని తెలిపారు. పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలో, మహిళా పోలీస్ స్టేషన్లో, ఐటీఐ కళాశాలలో స్విమ్మింగ్ పూల్ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం రోజున శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. పట్టణంలోని చందపల్లిలో మరియు పెద్దమ్మ నగర్లో రూ.1.50 కోట్లతో ప్రారంభం చేసుకోవడం జరిగిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దపల్లి పట్టణంలో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం మరియు గత పాలకులు పెద్దపల్లి పట్టణాన్ని దోచుకున్నారని అభివృద్ధిని గత పాలకులు మర్చిపోయారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక పెద్దపల్లి పట్టణాన్ని సిద్ధం సుందరంగా మారుస్తున్నారని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఎ.ఈ, ఐటీఐ కళాశాల ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.